ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

జనగామ

బుధవారం 23, ఆగస్టు 2017

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

శాంతిసమావేశంలో కలెక్టర్ శ్రీదేవసేన



అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన

2

'మ్యాక్స్'.. మ్యాచ్ ఫిక్స్

పేరొకరిది.. వైద్యం మరొకరిది

- పట్టణంలో మ్యాక్స్ ఆస్పత్రి బాగోతం
- క్లినిక్ పర్మిషన్‌తో ఆపరేషన్లు
- మత్తు డాక్టర్లతోనే శస్త్ర చికిత్సలు
- అర్ధరాత్రి ఆస్పత్రిని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో
- నేడు ఆధారాలతో హాజరు కావాలని ఆదేశాలు



ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్న మహిళను విచారిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

పట్టణంలో మ్యాక్స్ ఆస్పత్రి బాగోతం బట్టబయలైంది. అనుమతి లేకున్నా ఆపరేషన్లు చేస్తున్న విషయం అందరికీ తెలిసిపోయింది. ఓ మహిళకు చేసిన ఆపరేషన్ వికటించడంతో ఆమె మృతిచెందగా గుట్టు చప్పుడు కాకుండా పరిహారం ఇచ్చిన విషయం మీడియాకు తెలియడంతో ఆస్పత్రి అసలు రంగు బయటపడింది. సోమవారం అర్ధరాత్రి డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారి తనిఖీతో ఆస్పత్రి లొసుగులు వెలుగులోకి వచ్చాయి. ఒక వైద్యురాలి పేరు పెట్టుకొని మరొక వైద్యుడితో చికిత్స అందిస్తున్నారు. సంబంధం లేని డాక్టర్‌తో ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఏవిధమైన పరీక్షలు లేకుండానే 'కడుపు కోత'లకు దిగుతున్నారు. దీంతో ఆగ్రహించిన డీఎంఅండ్‌హెచ్‌వో బుధవారం అన్ని ఆధారాలతో హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. లేదంటే ఆస్పత్రిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

జనగామ, ఆంధ్రజ్యోతి

2



ఆస్పత్రి ముందు డాక్టర్ ఎస్.పద్మ పేరుతో ఉన్న బోర్డు

మట్టి ప్రతిమలనే ప్రతిష్ఠిద్దాం

2

పర్యావరణాన్ని కాపాడుదాం: జేసీ ● విద్యార్థులకు మట్టి గణపతుల పంపిణీ



మట్టి విగ్రహం తయారుచేస్తున్న జేసీ వనజాదేవి

ఒక ఊరు ఒక గణపతి



గ్రామానికొక్క విగ్రహాన్నే ప్రతిష్ఠిద్దాం

ఏకమవుదాం..
ఐకమత్యాన్ని చాటుకుందాం..
మట్టి ప్రతిమలనే నిలబెడదాం..
పర్యావరణానికి బాటలు వేద్దాం..
ఆదర్శంగా నిలుద్దాం..
అందరికీ పిలుపునిద్దాం..

వివరాలు : 20లో..

మూగజీవాల దరికి వైద్యసిరి..

- త్వరలో అందుబాటులోకి రానున్న సంచార పశువైద్య సేవలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు 10 వాహనాల కేటాయింపు
- పాడిరైతులకు తప్పనున్న తిప్పలు

సెంటర్ స్ప్రెడ్‌లో...

'మ్యాక్స్'.. మ్యాచ్ ఫిక్స్!



సోమవారం అర్ధరాత్రి మ్యాక్స్ ఆస్పత్రిలో కేస్ షీట్లను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారి

పేరొకరిది.. వైద్యం మరొకరిది

- పట్టణంలో మ్యాక్స్ ఆస్పత్రి బాగోతం
- క్లినిక్ పర్మిషన్‌తో ఆపరేషన్లు
- మత్తు డాక్టర్లతోనే శస్త్ర చికిత్సలు
- అర్ధరాత్రి ఆస్పత్రిని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో
- నేడు ఆధారాలతో హాజరు కావాలని ఆదేశాలు

జనగామ, ఆంధ్రజ్యోతి

జిల్లాలో కొన్ని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఇటీవలి కాలంలో జరుగుతున్న పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. క్లినిక్‌ల పేరిట అనుమతి పొందిన నిర్వాహకులు ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. సంబంధం లేని వైద్యులతో ఆపరేషన్లు చేయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలోని వినాయక ఆస్పత్రిలో ఓ మహిళకు గర్భస్రావం చేయించిన ఘటన వెలుగులోకి రావడంతో ఆస్పత్రి లైసెన్సును రద్దుచేశారు. తాజాగా సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్క్ వద్ద ఉన్న మ్యాక్స్ ఆస్పత్రిలో ఓ మహిళకు హిస్ట్రెక్టమీ (గర్భసంచి తొలగించడం) ఆపరేషన్ చేశారు. అది వికటించడంతో ఆమెను హైదరాబాద్‌కు తరలించగా అక్కడ మృతి చెందింది. కాగా, ఆ మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లుగా రిపోర్టులో తేలింది. మ్యాక్స్ ఆస్పత్రి నిర్వాహకులు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే హిస్ట్రెక్టమీ ఆపరేషన్ చేయడంతో ఆ మహిళ బంధువులు గొడవ చేశారు. దీంతో నిర్వాహకులు రూ.5లక్షలు ఇచ్చేందుకు అంగీకరించి గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఈ సమాచారం అందుకున్న పలువురు మీడియాకు తెలపడంతో మ్యాక్స్ ఆస్పత్రికి చేరుకున్న మీడియా అక్కడి పరిస్థితిని కలెక్టర్ శ్రీదేవసేనకు వివరించారు. ఆమె వెంటనే డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారిని పురమాయించారు. ఆమె అర్ధరాత్రి ఆస్పత్రికి చేరుకొని ఆస్పత్రి నిర్వహణ తీరును చూసి నివ్వెరపోయారు.

'మ్యాక్స్' ఆస్పత్రి కాదు క్లినిక్ మాత్రమే..

క్లినిక్ పేరిట లైసెన్స్‌పొందిన వారు కేవలం వైద్య పరీక్షలకే పరిమితం కావాలి. కాని మ్యాక్స్ నిర్వాహకులు అందుకు విరుద్ధంగా గర్భసంచి ఆపరేషన్లు, కాన్పులు ఎడాపెడా చేసేస్తున్నారు. అప్పటికే ముగ్గురు మహిళలకు శస్త్రచికిత్సల ద్వారా కాన్పులు చేసి ఉన్నారు. వారిని చూసుకునేందుకు ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేరు.

భవనం సెల్లార్‌లో ఆస్పత్రి నిర్వహణ



ఇరుకైన గదులను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

భవనం సెల్లార్‌లోని ఇరుకైన గదుల్లో ఆస్పత్రి ఏర్పాటు చేశారు. అయినప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. సెల్లార్‌లోనే ఆపరేషన్ థియేటర్ పక్కనే బెడ్లు, శుభ్రతలేని గదులు ఉన్నాయి. వీటన్నింటిని డీఎంఅండ్‌హెచ్‌వో పరిశీలించారు. ఆస్పత్రిలో ఆపరేషన్ చేస్తున్నది చేసేది ఎవరనే విషయమై అక్కడున్న నర్సులు, కాంపౌండర్లు పొంతనలేని సమాధానాలు చెప్పారు. ఆస్పత్రి ఎదుట బోర్డుపై, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లపై డాక్టర్ పద్మ, స్త్రీల వైద్య నిపుణురాలు అని రాసి ఉంది. కాని ఆమె ఇక్కడ పనిచేయడంలేదని, నల్గొండ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. పైగా పేషంట్లను నిత్యం చూస్తూ ఉండాల్సిన రెసిడెంట్ డాక్టర్ కూడా ఎవరూ లేరు. పేంషట్లకు ఏవైనా ఇబ్బందులు వస్తే ఎవరు చూసుకుంటారని అడిగితే మెడికల్ షాపు అన్నయ్య(సోమేష్) చూసుకుంటాడని నర్సులు చెప్పడంతో అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనస్థీషియా వైద్యులే ఆపరేషన్లు కూడా..



ఆస్పత్రి నర్సులను విచారిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

ఆస్పత్రిలో మహిళా వైద్య నిపుణురాలు ఆపరేషన్ చేస్తారని చెబుతున్నప్పటికీ స్థానికంగా ఉండే ఓ అనస్థీషియన్(మత్తుమందు ఇచ్చే డాక్టర్) మహిళలకు అన్ని రకాల ఆపరేషన్లు కూడా చేస్తున్నాడని తెలిసింది. ఆస్పత్రిలో ఉన్న పేషంట్లకు సంబంధించిన కేస్ షీట్లలో పూర్తి వివరాలు గానీ, డాక్టర్ పేరుగానీ ఎక్కడా నమోదు చేయకపోవడం ఆస్పత్రి అక్రమాలకు అద్దం పడుతోంది.

సంతానం కలిగిస్తామంటూ ఆర్ఎంపీల మోసాలు...

జిల్లాలోని ఓ మండలంలో ఆర్ఎంపీగా పనిచేస్తున్న ఓ వ్యక్తి 'సంతాన సాఫల్య కేంద్రం' ఏర్పాటు చేసి మోసాలకు పాల్పడుతూ లక్షలాది రూపాయలు గడిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయమై మహిళలు కూడా ముందుకు వచ్చి చెప్పడంలేదు. సదరు వ్యక్తి సంతానం లేని మహిళలకు, వారి బంధువులకు తాను సంతానం కలిగేలా మందులిస్తానని చెప్పి వేలకు వేలు డబ్బు దండుకుంటున్నట్లు సమాచారం. సంతానం కోసం వచ్చిన మహిళలకు కృత్రిమ గర్భధారణ చేస్తున్నట్లు తెలిసింది. తన వద్ద పని చేసే మేల్ కాంపౌండర్ల వీర్యాన్ని సేకరించి ఆ మహిళ అండాశయంలోకి ఎక్కిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అదృష్టం బాగుండి గర్భం దాలిస్తే ఆ డాక్టర్ పంట పండినట్లే. ఆ తరువాత స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం, కడుపులో పెరుగుతున్నది మగ శిశువు అని తెలియగానే, ఆ విషయాన్ని బాధితులకు చెప్పకుండా మగపిల్లవాడు జన్మించేలా మందులిస్తానని మోసం చేస్తూ లక్షలాది రూపాయలు తీసుకోవడం ఆయనకు మామూలేనని ఆరోపణలు ఉన్నాయి. సంతానం కోసం గుడులు, గోపురాలు తిరిగి వేసారిన మహిళలు పలువురు ఆ ఆర్ఎంపీ బారిన పడి మోసపోతున్నట్లు సమాచారం. ఎలాంటి అనుమతులు గానీ, వసతులు గానీ, నిపుణులైన వైద్యులు గానీ లేకుండానే కృత్రిమ గర్భధారణ చేస్తున్న విషయం జిల్లా అధికార యంత్రాంగానికి తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయం.

మరోసారి తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో

నేడు ఆధారాలతో హాజరు కావాలని నోటీస్ జారీ

జనగామ, ఆంధ్రజ్యోతి : కేవలం క్లినిక్ పేరిట లైసెన్స్ పొంది పలు రకాల ఆపరేషన్లు చేయడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు జిల్లా కేంద్రంలోని మ్యాక్స్ ఆస్పత్రికి నోటీసులు జారీ చేస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ అన్నప్రసన్న కుమారి తెలిపారు. ఈ నెల 23 మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వాహకులు అన్ని ఆధారాలతో హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆమె మ్యాక్స్ ఆస్పత్రిని సందర్శించి డాక్టర్లు వచ్చింది రానిది ఆరాతీశారు. సోమవారం రాత్రి తనిఖీ సందర్భంగా డాక్టర్లు లేకపోవడంతో ఉదయానికల్లా డాక్టర్లు రావాలని ఆదేశించిన క్రమంలో మంగళవారం మరోసారి ఆస్పత్రిని తనిఖీ చేశారు. అయినప్పటికీ డాక్టర్ల జాడ లేకపోవడం, ఆస్పత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న మహిళలు ఉండడంతో ఆస్పత్రి నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకోగా సిబ్బంది పొంతనలేని సమాధానాలిచ్చారు. ఆస్పత్రికి కేవలం బేసిక్ సర్వీసెస్ అనుమతి మాత్రమే ఉన్నప్పటికీ ఆపరేషన్లు చేస్తున్నందుకు, కేసులకు సంబంధించిన రికార్డులు లేకపోవడం, డాక్టర్ల కాంటాక్ట్ నెంబర్లు లేకపోవడం తదితర అంశాలపై విచారణ జరిపి ఆస్పత్రి నిర్వాహకుడికి నోటీసు జారీ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఆస్పత్రిని సీజ్ చేస్తామన్నారు.



మంగళవారం మ్యాక్స్ ఆస్పత్రిలో పేషంట్ల నుంచి వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారి

మట్టి ప్రతిమలనే ప్రతిష్ఠిద్దాం

పర్యావరణాన్ని కాపాడుదాం: జేసీ

జనగామ, ఆంధ్రజ్యోతి: వినాయక చవితి సందర్భంగా ఇంటింటా, వాడవాడలా జరుపుకునే వేడుకల్లో మట్టితో తయారుచేసిన విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జాయింట్ కలెక్టర్ మాదాటి వనజాదేవి పిలుపునిచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆబాద్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్ ఆవరణలో నిర్వహించిన శిక్షణ, అవగాహన శిబిరంలో జేసీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డీఆర్‌డీవో ఎం.జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ రసాయనాలను ఉపయోగించి తయారుచేసే విగ్రహాలను వాడడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించి మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో మట్టి విగ్రహాలు తయారుచేయించి వాటినే వాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో సుమారు 1500 మట్టి విగ్రహాలు తయారుచేయించి అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని యాదగిరిగౌడ్, జిల్లా పంచాయితీ అధికారి రవికుమార్, అడిషనల్ పీడీ డి.సరిత, ఎంపీడీవో హాషం, లయన్స్ క్లబ్ ఆబాద్ అధ్యక్షుడు రామిని సత్యనారాయణ, లయన్స్ మాజీ గవర్నర్ డాక్టర్ డి.లవకుమార్‌రెడ్డి, కన్నా పరుశురాములు, అల్లాడి ప్రభాకర్, యం.లక్ష్మినారాయణ, శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను అందజేస్తున్న జేసీ

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

శాంతి సమావేశంలో కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ టౌన్: జిల్లా ప్రజలు సోదరభావంతో శాంతి సమరస్యాలు పాటించి వినాయకచవితి, బక్రీద్ పండగలు శాంతియుతంగా జరుపుకోవాలని, ఉత్సవాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని కలెక్టర్ శ్రీదేవసేన సూచించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం రెవెన్యూ, పోలీస్, మునిసిపల్ అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో వినాయక చవితి, బక్రీద్ ఉత్సవాలపై శాంతి సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ వనజాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరిగేందుకు సహకరించాలన్నారు. జాయింట్ కలెక్టర్ వనజాదేవి మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. సమావేశంలో డీసీపీ తేజావత్ వెంకన్న, ఏసీపీలు టి.పద్మనాభరెడ్డి, సంజీవరావు, దుర్గయ్యయాదవ్, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ టి.ఈశ్వరయ్య, తహసీల్దార్‌లు, ఉత్సవాల కమిటీ జిల్లా కన్వీనర్ కొత్తూరి వాసు, నాయకులు నాగారపు వెంకట్, మంచాల రవీందర్, బిజ్జాల నవీన్, పవన్ శర్మ, లోకుంట్ల ప్రవీణ్, రామినిశివుడు, రంగు లక్ష్మణ్, శర్విరాల ఉపేందర్, పి,యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టరేట్ సెకండ్ ఫ్లోర్ నుంచి జారిపడిన వృద్ధుడు





చికిత్సను పర్యవేక్షిస్తున్న జేసీ వనజాదేవి

గాయపడిన వృద్ధుడు వంగ గోపాల్‌రెడ్డి

- తలకు తీవ్ర గాయాలు
- దగ్గరుండి చికిత్సను పర్యవేక్షించిన జేసీ
- పరిస్థితి విషమించడంతో గాంధీకి తరలింపు
- ఏరియా ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన

జనగామ టౌన్: భూ సమస్యపై మెమోరాండం అందించేందుకు వచ్చిన ఓ వృద్ధుడు కలెక్టరేట్ సెకండ్‌ఫ్లోర్ పిట్టగోడ పైనుంచి జారిపడడంతో తీవ్రగాయాలయ్యాయి. జనగామ మండలం పెద్దరాంచర్ల గ్రామానికి చెందిన వంగ గోపాల్‌రెడ్డి(86) తన భూ సమస్యపై కలెక్టర్, జేసీలకు మెమొరాండం అందించేందుకు కలెక్టరేట్‌కు వచ్చాడు. జేసీ మీటింగ్‌లో ఉండటంతో సెకండ్ ఫ్లోర్‌లోని కలెక్టర్ చాంబర్ పక్కన ఉన్న పిట్టగోడపై కూర్చున్నాడు. బీపీ పడిపోయి కళ్లు తిరిగి కింద పడిపోవడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. విషయం తెలిసిన జేసీ వనజాదేవి, ఏవో విశ్వప్రసాద్‌లు వృద్ధుడిని ఏరియా ఆస్పత్రికి తరలించారు. జేసీ, డీఎంహెచ్ఓ డాక్టర్ అన్నప్రసన్నకుమారి, ఆర్డీవో వెంకట్‌రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్‌లు ఆస్పత్రిలోనే ఉండి వృద్ధుడికి అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. కాగా, పరిస్థితి విషమించడంతో వృద్ధుడిని గాంధీ ఆస్పత్రికి తరలించగా వెంటిలేటర్‌పై చికిత్సనందిస్తున్నారు.

కలెక్టర్ వాకబు...

వృద్ధుడు జారి పడిన ఘటనపై కలెక్టర్ వాకబు చేశారు. వృద్ధుడికి అత్యవసర వైద్యం అందించాలని అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా ధైర్యం చెప్పారు. కాగా, వృద్ధుడిని స్పెషలిస్ట్‌లు లేని ఏరియా ఆస్పత్రిలో రెండు గంటలు చికిత్స కోసం ఉంచడం సమంజసం కాదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంధువులు, గ్రామస్థులు, యువజన సంఘాల సభ్యులు ఆస్పత్రి సూపరింటెండెంట్‌ని ఘెరావ్ చేసి ఆందోళన సాగించారు. జేసీ ప్రజలకు నచ్చజెప్పి ఆందోళన విరమించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



చంద్రశేఖర్(ఫైల్)

జనగామ టౌన్: పట్టణంలోని కుర్మవాడ ప్రాంతంలో మంగళవారం రాత్రి ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుర్మవాడకు చెందిన మైల చంద్రశేఖర్(30) మేస్త్రీ పనులు చేస్తూ భార్య శోభ, కుమారుడు, కూతురును పోషిస్తున్నాడు. కొన్నాళ్లుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. భార్య గొడవపడి పుట్టింటికి వెళ్లడంతో మనస్తాపం చెందిన చంద్రశేఖర్ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.

జఫర్‌గడ్‌లో మహిళ బైండోవర్

జఫర్‌గడ్: మండలంలోని సాగరంకు చెందిన నల్లబెట్ల రాజమ్మ అనే మహిళను పాలకుర్తి ఎక్సైజ్ ఎస్సై పద్మ మంగళవారం జూనియర్ అసిస్టెంట్ ఎదుట బైండోవర్ చేశారు. అనంతరం ఆమెను రూ. 1 లక్ష వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు.

సబ్సిడీ రుణాన్ని కాజేసినవారిపై కేసు

కొడకండ్ల: మండలంలోని మొండ్రాయి గ్రామ శివారు గిర్నితండాకు చెందిన భూక్యా సుందర్ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందిన రుణాన్ని దుర్వినియోగం చేసినట్లు నిర్ధారిస్తూ డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ చందనా సర్పే ఇచ్చిన నివేదిక మేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై .సత్యనారాయణ తెలిపారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 80శాతం రాయితీతో ప్రభుత్వం అందించిన రూ. లక్షను ఏజెంట్ ధరావత్ వెంకట్రాం, లబ్ధిదారుడు భూక్యా సుందర్‌లు పంచుకుని గేదెలు కొనకుండానే సొంత అవసరాలకు వాడుకున్నట్లు తేలటంతో వారిద్దరిపై మంగళవారం కేసులు నమోదు చేశామన్నారు.

పాత కేసులో శిక్ష ఖరారు...

ఎస్ఐ సత్యనారాయణ కథనం ప్రకారం... 2008 డిసెంబర్‌లో ఉమ్మడి మండలంలోని వడ్డేకొత్తపెల్లి గ్రామంలో వలపు రాములమ్మ అనే మహిళ వ్యవసాయభూమి వద్ద ఒంటరిగా ఉండటం చూసిన వేముల రాంబాబు ఆమెను ఇనుపరాడ్‌తో కొట్టి నల్లపూసలతాడు, ముక్కుపుడకను లాక్కుని పారిపోయాడు. ఆమె ఫిర్యాదు మేరకు అప్పటి పాలకుర్తి సీఐ వెంకటేశ్వరబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన నివేదికను మహబూబాబాద్ కోర్టుకు నివేదించారు. కాగా, మంగళవారం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎల్ శ్రీనివాసనాయక్ తుది తీర్పు వెలువరిస్తూ నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించారని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఓబుల్ కేశ్వాపూర్ రైతులు

జనగామ టౌన్: దేవాదుల ప్రాజెక్టు కాలువల నిర్మాణంతో భూములు కోల్పోయిన తమకు పరిహారం అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట పలు గ్రామాల రైతులు ధర్నా చేశారు. బొమ్మకూర్ రిజర్వాయర్ నుంచి సిద్దెంకి వెళ్లు దేవాదుల కాలువల వల్ల భూములు కోల్పోయిన జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్‌కు చెందిన 30 మంది రైతులు ఐదేళ్లుగా తమకు పరిహారం అందడం లేదన్నారు. లింగాలఘణపురం మండలం చీటూర్ రైతులు తమకు పరిహారం అందించాలని ఆందోళన చేసి అనంతరం జేసీకి మెమొరాండం అందించారు.

20క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

దేవరుప్పుల: కమిషనర్ ఆఫ్ సివిల్ సప్లై అధికారి సీవీ ఆనంద్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు మండలంలోని ధర్మగడ్డతండాలో శ్రీసాయి పౌల్ట్రీఫామ్‌పై సోమవారం టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. 20క్విం టాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర సీఎస్ టాస్క్‌ఫోర్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్‌డీ బి. రాజేషం మాట్లాడుతూ ఆ బియ్యాన్ని సీజ్ చేసి ధరావత్‌తండ రేషన్ డీలరు వద్ద భద్రపర్చినట్టు తెలిపారు. పౌల్ట్రీఫాం ఓనర్ రాంకోటిపై 6ఎ కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. బియ్యం విలువ సుమారు రూ. 50వేల వరకు ఉంటుందన్నారు. దాడు ల్లో స్పెషల్ ఆఫీసర్లు పద్మనాభరెడ్డి, లక్ష్మారెడ్డి, లక్ష్మణ్ రావు, జనగామ డీటీసీఎస్ బి. హరి ప్రసాద్ పాల్గొన్నారు.

బుద్వేల్‌కు తరలిన రెడ్డి సంఘం నాయకులు

నర్మెట: రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా రెడ్డి హాస్టల్ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమానికి మండలంలోని రెడ్డి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుంచి వాహనాలను పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజబహద్దుర్ వెంకట రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీకి సీఎం కేసీఆర్ పదెకరాల స్థలం కేటాయించి, పది కోట్ల రూపాయలను మంజూరు చేసి శంకుస్థాపన చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పెద్ది రాజిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎమ్డీ గౌస్, చిర్ర మహిపాల్‌రెడ్డి, భూపతిరెడ్డి, తిరుపతి రెడ్డి, గాల్‌రెడ్డి, హన్మరెడ్డి, అంజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుద్వేల్‌కు తరలివెళ్తున్న రెడ్డి సంఘం నాయకులు

సోమన్న ఆలయంలో 'జబర్దస్త్ జీవన్' పూజలు

పాలకుర్తి: జబర్దస్త్ కామెడీ షో నటుడు జీవన్ కందుల మంగళవారం శ్రీ సోమేశ్వరలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకొని ఆల య ప్రాంగణంలో ఓ పాట షూటింగ్‌లో పాల్గొన్నారు. జబర్దస్త్‌లో మూడు ఎపిసోడ్లు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట యశోదకృష్ణ, రవిచందర్, కెమెరామన్ శ్రీధర్ ఉన్నారు.

పెట్రోల్ పోసుకుని గృహిణి ఆత్మహత్యాయత్నం

- ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- హైదరాబాద్‌లో ఘటన
- మరణ వాగ్మూలంతో భర్తపై కేసు నమోదు చేసిన పోలీసులు

బాలానగర్: భర్త వేధింపులు తాళ లేక గృహిణి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆప్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతిచెందింది. ఆమె ఇచ్చిన మరణ వాగ్మూలంతో కేసు నమోదు చేసిన బాలానగర్ పోలీసులు పారిపోయిన ఆమె భర్త కోసం గాలిస్తున్నారు. జనగామ జిల్లాలోని బచ్చన్నపేటకు చెందిన లత(24)కు అదే ప్రాంతానికి చెందిన రాజు అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి అక్షయ్‌కుమార్(8), హరిత (6) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. బతుకు తెరువు కోసం వీరు హైదరాబాద్‌లోని బాలానగర్ నవజీవన్‌నగర్‌కు వచ్చి గదిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. భర్త రాజు తాగుడుకు బానిసై నిత్యం భార్యను తిడుతూ కొడుతూ వేధిస్తుండేవాడు. పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి మందలించినా ఎలాంటి మార్పు రాలేదు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం ఒకరి వద్ద తీసుకున్న రూ.9000 ఫైనాన్స్ డబ్బులు కట్టి రమ్మని భార్యను పంపాడు. ఆమె రూ8750 కట్టిన రిసిప్టు ఇవ్వడంతో మిగతా డబ్బులు ఏం చేశావని, అవి ఇచ్చిన తర్వాతే ఇంట్లోకి రావాలని ఆమెను ఇంట్లో నుంచి గెంటివేసాడు.

దీంతో ఆమె తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి వెళ్తుండగా పిల్లలను లాక్కుని ఎక్కడికైనా వెళ్లిపో అని భార్యను చితక బాదాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె తన వెంట తెచ్చుకున్న పెట్రోలును ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కాలిన గాయాలతో ఆమె చేస్తున్న అరుపులు విన్న స్థానికులు ఆమెను 108 సహాయంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆమె మంగళవారం తెల్లవారు జామున మృతి చెందింది. ఆమె చివరి క్షణంలో మరణ వాగ్మూలాన్ని రికార్డు చేసిన పోలీసులు భర్త రాజుపై కేసు నమోదు చేశారు. కాగా, భార్య ఒంటిపై పెట్రోలు పోసుకోవడంతో ఇద్దరు పిల్లలతోసహా పరారైన రాజు కోసం గాలిస్తున్నట్లు సీఐ భిక్షపతిరావు తెలిపారు.

'గిరిజన సంస్కృతికి ప్రతిబింబం తీజ్'

నర్మెట: సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రాణం ఇచ్చే గిరిజనులకు వారి సంస్కృతికి తీజ్ పండుగ ప్రతిబింబమని పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బంజార సంఘం ఆధ్వర్యంలో నర్మెట మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన తీజ్ ఉత్సవాలు వారం రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం తీజ్ ఉత్సవాల్లో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా తీజ్ పండుగ ఆచార వ్యవహారాలను బంజార సంఘం నాయకులను అడిగి తెలుసుకున్నారు. బతుకమ్మ తరహాలో తీజ్ ఉత్సవాలున్నాయన్నారు. కార్యక్రమంలో కమలాకర్‌రెడ్డి, భాస్కర్, భిక్షపతి, డి.కాశిరాం, కృష్ణ, మోహన్, సాయినాథ్, వినోద్, నవీన్ తదితరులున్నారు.

ఇంటర్వ్యూ..

మద్యం సేవించి వాహనాలు నడుపరాదు



గడ్డం నరేందర్‌రెడ్డి, ఎస్సై, దేవరుప్పుల

ప్ర: మండలంలోని గ్రామాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయా?

జ: ఇప్పటివరకు ఎక్కడ జరగలేదు. బాల్యవివాహాలు చేయటం నేరం. వాటిపై అవగాహన కల్పిస్తున్నాం.

ప్ర: గుట్కా, పేకాటపై ముఖ్యమంత్రి ఆదేశించారు కదా? ఏమైనా కేసులు నమోదుచేశారా?

జ: సారాయి విక్రయాలు, తయారీని నియంత్రించాం. గుడుంబాతయారీ, విక్రేతలు, పేకాట రాయుళ్లపై 25మందిపై కేసులుపెట్టాం.

ప్ర: డ్రంకెన్ డ్రైవ్‌ను నియంత్రిస్తున్నారా?

జ: మద్యం సేవించి వాహనాలు నడపొద్దు. ఇప్పటి వరకు 40 కేసులు డ్రంకెన్ డ్రైవ్‌పై నమోదు చేశాం. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం. ఇప్పటికి ఐదుగురిపై కేసులు నమోదు చేశాం.

- దేవరుప్పుల

అస్తవ్యస్తంగా హరితహారం

● ట్రాన్స్‌కో అధికారుల ఆరంభ శూరత్వం - అమలులో విఫలం ● వేలాది మొక్కలు పెంటపాలు



రఘునాథపల్లి సబ్‌స్టేషన్‌లో వృథాగా పడేసిన మొక్కలు



సబ్‌స్టేషన్‌లో కలెక్టర్‌తో పాటు మొక్కలు నాటుతున్న విద్యుత్ అధికారులు(ఫైల్)

రఘునాథపల్లి రూరల్: ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం కారణంగా వందలాది మొక్కలు పెంటపాలయ్యాయి. ఒకటో రెండో కాదు ఏకంగా వందల సంఖ్యలో మొక్కలను నర్సరీల నుంచి తీసుకువచ్చి వాటిని ఎందుకు పనికిరాకుండా పడవేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ఈ నెల 3న జనగామ ట్రాన్స్‌కో అండ్ జెన్‌కోల నేతృత్వంలో డీఈరాంబాబు సారథ్యంలో హరితహారంకార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. కేవలం 40 నిమిషాల్లో 2,500 మొక్కలను నాటి రికార్డు సృష్టించాలని కూడా ఆశాఖ అధికారులు భావించారు. ఇంత వరకు బాగానే ఉన్నా ఇప్పటివరకు ఆ సబ్‌స్టేషన్ ఆవరణంలో కేవలం వెయ్యి మొక్కలు కూడా నాటలేదు. పోనీ, అనుకున్న లక్ష్యం ప్రకారం మొక్కలు నాటకపోయినా ఫర్వాలేదు. కానీ, ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి వందలాది మొక్కలు వృథా చేశారు. ఈ సబ్‌స్టేషన్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేరుషెడ్ వెనకలా అలాగే ప్రహరీ పక్కన, రెయిన్ గేజ్ వద్ద పెద్దఎత్తున టేకు, వేప, జామ, ఇతర మొక్కలను చెత్త చెత్తకుప్పలా నిర్లక్ష్యంగా పడవేశారు. దీంతో అవన్నీ పనికిరాకుండా పోయాయి. ఉన్నతాధికారుల మెప్పు కోసం నర్సరీల నుంచి పెద్దఎత్తున అవసరానికి మించి మొక్కలు తెప్పించిన విద్యుత్ అధికారులు వాటిని నిర్లక్ష్యం పడవేయడం సరికాదని పలువురు విమర్శిస్తున్నారు. కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే డాక్టర్‌రాజయ్యను ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన విద్యుత్ అధికారులు అనుకున్న లక్ష్యం ప్రకారం మొక్కలను నాటడంలో పూర్తిగా విఫలయ్యారని ఈ సంఘటనను చూస్తే స్పష్టమవుతుంది. పాడైన ఆ మొక్కలను ఇప్పుడు వేరేప్రాంతాలకు తరలించినా అవి ఎందుకు పనికిరాని విధంగా తయారయ్యాయి. పైగా వాటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తామని చెప్పడం హాస్యాస్పదం.

మొక్కలను వేరే ప్రాంతాలకు తరలిస్తాం: రాంబాబు, డీఈ

అనుకున్న లక్ష్యం ప్రకారం మొక్కలను నాటలేక పోయాం. రఘునాథపల్లి సబ్‌స్టేషన్‌లో వృథాగా ఉన్న మొక్కలను వేరే ప్రాంతానికి తరలిస్తాం. మొక్కలు విలువైనవి, వాటిని వృథా చేయం. వర్షాలు లేని కారణంగా వాటిని సకాలంలో అక్కడి నుంచి తరలించలేదు. వర్షాలు కురవగానే వేరే చోట నాటుతాం లేదా తరలిస్తాం.

'యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి'

జనగామ కల్చరల్: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని జనగామ ఎక్సైజ్ ఎస్సై సీహెచ్.పవన్ సూచించారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దే సంకల్పంలో భాగంగా జనగామ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని మండలాల్లో గల పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులకు డ్రగ్స్ - వాటి దుష్పరిణామాలపై విస్తృతంగా సదస్సులు నిర్వహిస్తున్నారు. మంగళవారం పెద్దపహాడ్ జడ్పీఎస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాంటి వారని, డ్రగ్స్‌కు అలవాటు పడితే వారి మనసు, శరీరం, వికలం అవడమే కాకుండా వారి కుటుంబం, తద్వారా సమాజం, దేశం నిర్వీర్యమవుతాయన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు వెంకన్న, లింగస్వామి, రాజయ్య తదితరులున్నారు.

'నేడు నర్సాపూర్‌లో పహణీ ప్రక్షాళన'

తరిగొప్పుల: మండలంలోని నర్సాపూర్‌లో నేడు పహణీ ప్రక్షాళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ మహ్మద్ సలీం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాయింట్‌కలెక్టర్ వనజాదేవి, ఆర్డీవో వెంకట్ రెడ్డి పాల్గొంటారన్నారు. గ్రామంలోని వ్యవసాయ భూమికి సంబంధించి పహణీలో ఏవైనా పొరపాట్లు ఉంటే రైతులు ఈ కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులకు అధికారులు పదిరోజుల్లోపు పరిష్కరిస్తారన్నారు. కావున రైతులందరూ సకాలంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

24న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి ఎంపికలు

రఘునాథపల్లి రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 14, 17 ఏళ్ల లోపు విద్యార్థులకు ఈ నెల 24న అశ్వరావుపల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో భాగంగా కబడ్డీ, కోకో క్రీడల్లో మండలస్థాయి సెలక్షన్లు నిర్వహించనున్నట్లు ఎంఈవో జయసాగర్, మోడల్ స్కూల్ పీఈటీ బి. సమ్మన్నలు మంగళవారం తెలిపారు. బాల, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా జనన ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకురావాలని, అది లేకపోతే స్కూల్ నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు.

నర్మెటలో..

నర్మెట: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో నేటి నుంచి మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాలలో మండల స్థాయి ఆటలపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో భగవాన్ మంగళవారం తెలిపారు. 23న బాలురకు, 24న బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేస్తామన్నారు. విద్యార్థులు ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని మండల క్రీడలఇన్‌చార్జి (ఫిజికల్ డైరక్టర్) గుడ్ల కిష్టయ్య తెలిపారు.

గుండాలలో..

గుండాల: మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాలలో మంగ ళవారం గ్రామీణ క్రీడా పోటీల ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీడీ నర్సయ్య మాట్లాడుతూ మండలస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేసి డివిజన్ స్థాయికి పంపిస్తామన్నారు.



గుండాలలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

'జాగృతి' విద్యార్థి సమాఖ్య కన్వీనర్ల నియామకం



జనగామ కల్చరల్: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య జనగామ పట్టణ కోకన్వీనర్‌గా కూతాడి సురేశ్‌ను నియమిస్తూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, రాష్ట్ర అధ్యక్షుడు పసుల చరణ్ ఆదేశాల మేరకు జనగామ పట్టణ కన్వీనర్ కోయల్‌కార్ రాజేష్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ సమాఖ్య చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి, ఆశయాల సాధనకు విద్యార్థులను జాగృతం చేస్తామన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండల కన్వీనర్‌గా కొమ్ము జగదీష్



జాగృతి మండల కన్వీనర్‌గా కొమ్ము జగదీష్‌ను నియమిస్తూ సంస్థ జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి ఆదేశాల మేరకు నియోజకవర్గ కన్వీనర్ బాల్నె సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.

'జానపద మహాసభను జయప్రదం చేయాలి'

జనగామ కల్చరల్: రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న నిర్వహించే ప్రపంచ జానపద దినోత్సవ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర సంపత్ కోరారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సంఘం కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానపద కళాకారుల సమస్యల పరిష్కారానికై వరంగల్‌లో 31న వరంగల్ జోనల్ తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహరి, సాంస్కృతిక శాఖా మంత్రి అజ్మీరాచందూలాల్, సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి తదితరులు పాల్గొంటారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కళాకారులు సమావేశానికి హాజరై జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో ఎనమల్ల సత్యనారాయణ, జీడికంటి శ్రీనివాస్, రాసమల్ల మల్లేశ్, తాండ్ర ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

27,28 తేదీల్లో దళిత శోషన్‌ముక్తి మంచ్ జాతీయ సదస్సు

జనగామ టౌన్: ఈ నెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరుగు దళిత్‌శోషన్ ముక్తి మంచ్ జాతీయసదస్సుకు జిల్లా నుంచి దళితులు అధికసంఖ్యలో తరలి జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యాదర్శి బొట్ల శేఖర్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని కేవీపీఎస్ కార్యాలయంలో మంగళవారం బక్కరవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అంటరానితనం, కులవివక్షత నిర్మూలన, దళితుల హక్కుల సాధన లక్ష్యంగా జరిగే జాతీయసదస్సును విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో పల్లెర్ల శంకర్, కంతి ప్రవీణ్, ఎర్ర ఇసాక్, ఆశోక్, కర్ణాకర్, నరేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వ్యాక్సినేషన్



పిల్లలకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

చిలుపూర్: మండలంలోని కృష్ణాజీగూడెంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలను ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందు పంపిణీ చేశారు. మంగళవారం మల్కాపూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో 9 నెలలు నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులందరికీ ఈ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న టీకాలను ప్రతీఒక్కరు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ చేరాలు, ఎంపీటీసీ ఇస్సాక్, హెచ్ఎం వేణుమాధవ్, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

'అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి'

రఘునాథపల్లి: అర్హులందరికీ సంక్షేమపథకాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు తుడి అంజయ్య అన్నారు. మండలంలోని గబ్బెటలో మంగళవారం జరిగిన సీపీఐ మండలకమిటీ సమావేశానికి గండె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా అంజయ్య హాజరై మాట్లాడారు. కేసీఆర్ ప్రజలకిచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కారించకుంటే ప్రజాపోరాటాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎం.సోమయ్య, కొంరయ్య, జె.ఆంజనేయులు, నరహరి, ఎం.ఎల్లయ్య, లక్ష్మీనర్సు, సోమన్న, బీరయ్య, చిన్న కొంరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులు మాయం



డాక్టర్ సత్యనారాయణ,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాలకుర్తి

ప్ర: ఆయుర్వేద మందులతో ఏయే వ్యాధులు నయమవుతాయి?

జ: దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ఈ మందులు వాడితే నయమవుతాయి.

ప్ర: దీర్ఘకాలిక వ్యాధులు ఏవేవి?

జ: ఆస్తమా, కీళ్లనొప్పులు, చర్మ వ్యాధులు, అసిడిటి లాంటి వ్యాధులు కూడా నయమవుతాయి.

ప్ర: ఈ మందులతో శాశ్వత ఉపశమనం ఉంటుందా?

జ: ప్రతిరోజు ఈ మందులు వినియోగిస్తే వ్యాధులు పూర్తిగా తగ్గుతాయి.

ప్ర: ఈ ఆస్పత్రికి ఏడాదికి ఎన్ని వేలు విలువ గల మందులను ప్రభుత్వం సరఫరా చేస్తుంది ?

జ: ప్రభుత్వం ప్రతీ ఏడాదికి రూ. 40 వేల మందులను సరఫరా చేస్తుంది.

- పాలకుర్తి

మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వడం మరిచారా..

● డబ్బులు రాక ఇబ్బందుల్లో కంబాలకుంట తండ గిరిజనులు ● కార్యాలయాల చుట్టు తిప్పుకుంటున్న అధికారులు

పాలకుర్తి: స్వచ్ఛభారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇంటింటికీ మరుగుదొడ్డి ఉండాలని ఆదేశించిన విషయం తెలిసిందే. మరుగుదొడ్ల నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ.12 వేలు చెల్లించడంతో అనేక గ్రామాల్లో ప్రజలు మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. అలాగే చాలా మంది లబ్ధిదారులకు డబ్బులు రాకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని సిరిసన్నగూడెం గ్రామశివారు కంబాలకుంట తండాలో గిరిజనులు 50 మంది మరుగుదొడ్లు నిర్మించడానికి ముగ్గులు పోసి నిర్మాణం చేపట్టారు. వాటిలో 15 మరుగుదొడ్లు పూర్తి కాగా, మరో 35 బేస్‌మెంటు వరకు పనులు జరిగాయి. ఆరు నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు డబ్బులివ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తండాకు చెందిన గిరిజనులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మరుగుదొడ్లను నిర్మించుకున్న వారికి డబ్బులివ్వకుండా కట్టుకోని లబ్ధిదారులకు త్వరగా నిర్మించుకోవాలని సర్వేలు చేయడం ఆశ్చర్యంగా ఉందని తండావాసులు వాపోతున్నారు. ఈ పరిస్థితి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉందని పలుగ్రామాల ప్రజలు తెలిపారు.



కంబాలకుంట తండాలో గిరిజనులు నిర్మించుకున్న మరుగుదొడ్డి

డబ్బుల విషయంలో ఎంపీడీవోకార్యాలయంలో పలుమార్లు అడిగితే ఇస్తామని చెబుతున్నారన్నారు. కొంతమంది లబ్ధిదారులు మాత్రం అప్పులు తెచ్చి మరుగుదొడ్ల నిర్మించామని వాపోయారు. గ్రామంలో ప్రజాప్రతినిధులను అడిగినా ఫలితం లేదంటు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నిర్మాణంలో ఉన్న, పూర్తయిన మరుగుదొడ్లకు బిల్లులు వెంటనే మంజూరు చేసి తమ ఇబ్బందుల తొలగించాలని తండావాసులు కోరుతున్నారు.

నిర్మాణం పూర్తైనా డబ్బులివ్వడం లేదు: భానోతు జ్యోతి



మరుగుదొడ్లను నిర్మించుకుని ఆరునెలల గడిచినా డబ్బులు రాలేదు. అడిగినప్పుడల్లా రేపు, మాపు అంటు కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. కట్టుకోకపోతే ఒక బాధ, కట్టుకుంటే ఈ బాధనా. ఇప్పటికైనా అధికారులు త్వరగా బిల్లులు మంజూరు చేసి తమ బాధలు తొలగించాలి.

అప్పు తెచ్చి మరుగుదొడ్డి నిర్మించుకున్నాం: భానోతు సాలమ్మ



అప్పులు తెచ్చి మరుగుదొడ్లను నిర్మించుకుంటే అధికారులు మాత్రం బిల్లులివ్వడానికి కాలయాపన చేస్తున్నారు. తండాలో డబ్బులివ్వలేరని తండాలో చాలా మంది బేస్‌మెంటు వరకు కట్టుకొని వదిలేశారు. కట్టుకున్న అందరికీ వెంటనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి.

ఎంహెచ్‌పీఎస్ మండలాధ్యక్షుడిగా బాబు



చిలుపూర్: మాదిగ హక్కుల పరిరక్షణ సమితి చిలుపూర్ మండలాధ్యక్షుడిగా మండలంలోని నష్కల్‌కు చెందిన చాగంటి బాబును నియమించినట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మైస ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన బాబు మాట్లాడుతూ తనపై నమ్మకముంచి మండలాధ్యక్షుడిగా నియమించిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలో మాదిగ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నియోజకవర్గ ఇంచార్జ్ జోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు కొడకండ్లలో విద్యుత్ సరఫరా నిలిపివేత

కొడకండ్ల: మండలకేంద్రంలో వీధి దీపాల నిర్వాహణ కోసం నేడు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రామ్మూర్తి తెలిపారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కొడకండ్లలో ఉన్న వీధిదీపాల నిర్వహణ కోసం ఉదయం 8గంటల నుంచిమధ్యాహ్నం 12గంటల దాకా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

7,9, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

జఫర్‌గఢ్: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 7, 9, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం మాట్లాడుతూ ప్రవేశాలు కోరేవారు నేరుగా పాఠశాలకు వచ్చి అడ్మిషన్లు తీసుకోవచ్చన్నారు. విద్యార్థులు టీసీ, ఆధార్‌కార్డు, రెండు పాసుపోర్టు ఫోటోలు వెంట తెచ్చుకోవాలన్నారు.

గౌడ ఐక్యవేదిక మండల అధ్యక్షుడిగా కృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్‌టౌన్: ఘన్‌పూర్ మండల గౌడ ఐక్యవేదిక మండలాధ్యక్షుడిగా జి.కృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బి.నర్సయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గౌడ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

వైభవంగా బోనాల పండుగ



కృష్ణాజీగూడెం గ్రామంలో ఎల్లమ్మకు బోనాలు సమర్పిస్తున్న గ్రామస్థులు

చిలుపూర్: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామంలో ఘనంగా పోచమ్మ, ఎల్లమ్మ బోనాలు నిర్వహించారు. మంగళవారం సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, ఉత్సవకమిటీ అధ్యక్షుడు జక్కుల రాజయ్య ఆధ్వర్యంలో ఐదు రోజులుగా చేపడుతున్న గ్రామదేవతల ఉత్సవాలను పురస్కరించుకొని పోచమ్మ, ఎల్లమ్మ దేవత విగ్రహాలను ఘనంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా దేవత విగ్రహాలకు బంగారు చెవికమ్మలను వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి నాగన్న అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారపాక ఇస్సాక్, సాదం నర్సింహులు, పుట్ట కిరణ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, భీమయ్య, రాజయ్య, మచ్చ మల్లేష్, బాలరాజు, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: మండలకేంద్రం సహ పలుగ్రామాల్లో ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం ముగిసిన తర్వాత వచ్చిన మొదటి మంగళవారం కావడంతో ఎల్లమ్మ తల్లికి బోనాలతో మొక్కులు సమర్పించుకున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్ పట్టణంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, ఎంపీటీసీలు ఉపేందర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

'గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి'

కొడకండ్ల: మండలవ్యాప్తంగా రెండు రోజుల్లో ప్రారంభం కానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు పూర్తయిన తర్వాత జరిగే గణేష్ విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్య యాదవ్ స్థానిక పోలీసులకు సూచించారు. మండలంలోని రామవరం చెరువును ఆయన మంగళవారం ఎస్సై వై.సత్యనారాయణతో కలిసి పరిశీలించి తగిన సూచలను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిమజ్జనం చేయటానికి అనువైన చెరువులను గుర్తించి నీటిలోతును ముందే చూసుకుని తగిన ఏర్పాట్లు, అవసరమైన మేరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మండపాల నిర్వాహకులు, విద్యుత్, పోలీస్‌శాఖ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు.

సమయపాలన పాటించని ఉప తపాలా అధికారి

పోస్టాఫీసు ఎదుట పింఛన్‌దారుల నిరసన



పోస్టాఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న పింఛన్‌దారులు

చిలుపూర్: మండలంలోని మల్కాపూర్ పోస్టాఫీసు కార్యాలయం ఎదుట ప్రభుత్వ ఆసరా పింఛన్‌దారులు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో ఉన్న సబ్ పోస్టాఫీసు కార్యాలయంలో ఉదయం 11 గంటలు కావస్తున్నా ఉపతపాలాధికారి కార్యాలయానికి రాకపోవడంతో ప్రభుత్వ పింఛన్‌దారులు కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నెల ఏదో ఒక కారణంతో పెన్షన్లను ఆలస్యంగా పంపిణీ చేస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఉప తపాలాధికారి కార్తీక్‌ను వివరణ కోరగా తపాలా సిబ్బంది సమ్మె చేపడుతున్న నేపథ్యంలో వినియోగదారుల సేవలకు ఆటంకం జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కానివ్వబోమన్నారు.

సూరారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

జఫర్‌గఢ్: మండలంలోని సూరారం గ్రామంలో సీడీఎఫ్ నిధులు రూ.3లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను మంగళవారం వైస్ ఎంపీపీ కాసర్ల ఏలియా, సర్పంచ్ యాతంరజిత ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: చదువుకు పేదరికం అడ్డుకాదని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని వైస్ ఎంపీపీ బూర్ల లత పిలుపునిచ్చారు. మంగళవారం శివునిపల్లి పట్టణ యూపీఎస్‌లో ముదిరాజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు భోజన ప్లేట్లు, నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో బూర్ల శంకర్, జి.వై.గిరి, సురేందర్, వేణు, వెంకటేశ్వర్లు, శివరాజు, ఉపాధ్యాయులున్నారు.

నేడు భవన నిర్మాణ కార్మికుల 'చలో హైదరాబాద్'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: భవన నిర్మాణరంగ కార్మికసంఘం 14వ వార్షికోత్సవసభ 23న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహిస్తున్నారని సంఘం మండలాధ్యక్షుడు గోనెల అనిల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలకు జరిగే సభకు కార్మికులు అధికసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం గ్రామాధ్యక్షుడిగా సోమబ్రహ్మచారి



జనగామ రూరల్: మండలంలోని పెంబర్తి గ్రామ విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అయిలా సోమబ్రహ్మచారిని మూడోసారి ఎన్నుకున్నారు. మంగళవారం జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఈయనతో పాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా అనంతోజు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శిగా అయిలా వేదాంతచారి, కార్యవర్గసభ్యులుగా కృష్ణమాచారి, బాలకృష్ణచారి, శ్రీనివాసచారి, మాధవచారి, ఆనంద్‌చారి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సోమబ్రహ్మచారిని పలువురు అభినందించారు.

మాజీ మంత్రి కుటుంబానికి పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొచ్చు సమ్మయ్య మృతి చెందగా ఆయన కుటుంబాన్ని టీడీపీ జనగామ జిల్లా కార్యదర్శి బైరపాక ప్రభాకర్ మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు బొచ్చు పరమానందం, శ్రీనివాస్, సారయ్య, రాజు తదితరులున్నారు.

హైదరాబాద్‌కు తరలిన రెడ్డి సంఘం నాయకులు

తరిగొప్పుల: రాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి149వ జయంతి రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలకు మండలంలోని రెడ్డిసంఘంనాయకుల బుద్దేల్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రెడ్డిసంక్షేమంకోసం రెడ్డిహాస్టల్ అభివృద్ధికి పదెకరాల స్థలాన్ని కేటాయించి నేడు భూమిపూజ చేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో జగన్‌మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి తదితరులున్నారు.



'విద్యుత్ బిల్లులను సత్వరమే చెల్లించాలి'

పాలకుర్తి: మండలంలోని 22 గ్రామ పంచాయతీలు నీటి సరఫరా, వీధిలైట్లు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయి రూ. 3 కోట్ల బిల్లులను వెంటనే చెల్లించాలని ఏడీఈ సత్యనారాయణ వెల్లడించారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల విద్యుత్ బకాయిల వివరాలు తెలిపారు. పాలకుర్తి గ్రామపంచాయతీ బకాయి రూ. 2,39,94,982.55 కోట్లు, కొండాపురం 29, 7584,63 లక్షలు, దర్దెపల్లి 81,9755.77 లక్షలు, వల్మిడి 67,79,74.38 లక్షలు, మల్లంపల్లి 10, 65403.44, ముత్తారం 8.0 49.49 లక్షలు, వావిలాల 6.87.162.12 లక్షలు, గూడోల్లగూడెం 2.35,568.44 లక్షలు, సిరిసన్నగూడెం 4.27012.39 లక్షలు, ఈరవెన్ను 3, 88.371.38 లక్షలు, తిర్మలగిరి 4,43,418 లక్షలు, గూడూరు 14,12,830.22 లక్షలు, బమ్మెర 6,05920.22 లక్షలు, కోతులబాద్ 1.88,571.43 లక్షలు, లక్ష్మీనారాయణపురం 3.13.671.64 లక్షలు, అయ్యంగారిపల్లి 4.40.127.18, లక్షలు, తొర్రూరు 7,74,981.74 లక్షలు, విస్నూరు 7.64.524.13 లక్షలు, తీగారం 2,93,177 లక్షలు, మంచుప్పుల 1.38.811.25 లక్షలు, చెన్నూరు 5.85,032.13 లక్షలు, మైలారం 2.52,689.2 లక్షలు, శాతాపురం 8.23,029.86 లక్షలు, రాఘవాపురం 3.32,344.98 లక్షలు, కిష్టపురంతండా 55.805 వేలు, జానకీపురం 1.43.241.74 లక్షలు, లావుడ్యాతండా 1.53.952 లక్షలు, నారబోయినగూడెం 65,027 వేలు, సీతాతండా 50,935 వేలు, పెద్దతండా 46,661 వేలు, మల్లంపల్లి పెద్దతండా 28. 396 వేలు, దంతెలగడ్డతండా 26.634 వేలు, దాసుగూడెంతండా 27, 183 వేలు, మేకలతండా 58,028 వేలు, లాల్‌మాతండా 57,270 వేలు, పూసలతండా 29.054 వేలు, టీఎస్‌కే తండా 76,818 వేలు, దుబ్బతండా 1.22864 లక్షలు, బద్యాతండా 60.023 వేలు, కుంటకొమ్ముతండా 27.020 వేలు, కన్యాతండా 27.15 వేలు, గుట్టకిందతండా 27.644 వేలు, పాటిమీదితండా 55.389 వేలు, దంతెలగడ్డతండా 31.888 వేలు, నల్లిగానితండా 29.305 వేలు, చీమలభాయితండా 25 .251 వేలు, మురుసుగడ్డతండా 25,569 వేలు, నర్సింగపురం తండా 21.210 వేలు, పలుగుబోడు తండా 26,377 వేలు బకాయిలున్నాయని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు బకాయిలు చెల్లించాలని తెలిపారు.

ఉత్సవమూర్తుల ఊరేగింపు

బచ్చన్నపేట: కొడవటూరు సిద్ధేశ్వరాలయ ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమం సోమవారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. గిరిప్రదక్షణతో పాటు గ్రామంలో ఉత్వవమూర్తులను పూజారి ఓం నమఃశివాయ నేతృత్వంలో ఊరేగించారు.


'పర్యావరణహితంగా జరుపుకోవాలి'

జనగామ కల్చరల్: వినాయకచవితి సందర్భంగా జిల్లాకేంద్రంలో జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు కె.ఎల్.మర్రెడ్డి అధ్యక్షత వహించగా వేదిక రాష్ట్రకార్యదర్శి టి.శ్రీనాథ్, పి.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ హితంగా పండుగలను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.


మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గణపురం మత్స్య సొసైటీ అధ్యక్ష ఎన్నిక వాయిదా





ఆందోళన చేస్తున్న టీడీపీ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు, రోడ్డుపైకి వస్తున్న టీఆర్ఎస్ శ్రేణులను వెనక్కు పంపిస్తున్న పోలీసులు

ఎన్నిక నిలిపివేతపై టీడీపీ నిరసన
స్వతంత్ర డైరెక్టర్‌ను కిడ్నాప్ చేశారని టీఆర్ఎస్ ఆందోళన
రోడ్డుపై ఇరువర్గాల మోహరింపుతో ఉద్రిక్తత
పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

గణపురం(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లా గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం సరస్సు మత్స్య సహకార సంఘం అధ్యక్ష ఎన్నిక నిలిపి వేస్తున్నట్లు మత్స్య శాఖ అధికారులు మంగళవారం ప్రకటించారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో టీడీపీ బలపరచిన నలుగురు అభ్యర్థులు ఒక స్వతంత్ర అభ్యర్థి, టీఆర్ఎస్ బలపరిచిన నలుగురు అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే. ఇందులో స్వతంత్రంగా గెలుపొందిన మునిగాల రమేష్ టీడీపీకి మద్దతు ప్రకటించడంతో అధ్యక్ష ఎన్నిక వివాదస్పదమైంది.

నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తైన తెల్లవారి అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుంది. మంగళవారం ఉదయం 11గంటలకు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. కానీ, మత్స్య శాఖ అధికారులెవరూ రాకపోవడంతో టీఆర్ఎస్ శ్రేణులు కావాలనే ఎన్నికను ఆపుతున్నారని టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు.

డీఎస్పీ దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్ రోడ్డుపై బైఠాయించిన టీడీపీ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. టీఆర్ఎస్ నాయకులకు, మత్స్య శాఖ అధికారులకు వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు నినదిస్తుండడంతో డీఎస్పీ కలుగజేసుకుని వారిని వెళ్లిపోవాల్సిందిగా హెచ్చరించారు. ఈ సమయంలోనే టీఆర్ఎస్ శ్రేణులు టీడీపీకి వ్యతిరేకంగా నినదిస్తూ రోడ్డుపైకి వస్తుండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వదిలేశారు.

స్పష్టతలేని ఎన్నికల అధికారి ఉత్తర్వులు..

ఎన్నిక సరైన పద్ధతిలో జరుగలేదని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని టీఆర్ఎస్‌కు చెందిన అల్లం స్వామి, పెండాల శ్రీను, అల్లం రవి, నిమ్మలవేని నర్సయ్య, పర్వబోయిన రమేష్, నిమ్మనవేని యాదగిరి మత్స్య కార్మికులు సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో అధ్యక్ష ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జి.కల్యాణ్‌కుమార్ ఓఎస్డీ మత్స్య శాఖ ద్వారా రద్దు ఉత్తర్వులు అందడంతో అధ్యక్ష ఎన్నిక వాయిదా పడింది. కాగా, ఎన్నికల అధికారి వేణుగోపాల్ రద్దు లేఖలో కూడా స్పష్టతలేకపోవడంతో టీడీపీ నాయకులు టీఆర్ఎస్ వైఖరిపై మండిపడుతున్నారు.

ఎన్నికలు జరుగకుండా అడ్డుపడుతున్న స్పీకర్

టీడీపీ డైరెక్టర్లకు బెదిరింపులు
టీడీపీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు


హన్మకొండ, ఆంధ్రజ్యోతి: గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికలు సజావుగా జరగకుండా స్పీకర్ మధుసూదనాచారి, ఆయన తనయులు అడ్డుపడుతున్నారని, టీడీపీ మద్దతుతో గెలిచిన డైరెక్టర్లను బెదిరించడం ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టీడీపీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపురం గణపసముద్రం మత్స్య సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు మంగళవారం ఎన్నికలు జరగాల్సి ఉండగా, అధ్యక్ష పదవిని టీడీపీకి మద్దతునిచ్చిన డైరెక్టర్లు ఎక్కడ గెలుచుకుంటారోనన్న భయంతో స్పీకర్, ఆయన కుమారులు ఎన్నికలు జరగకుండా అడ్డుపడ్డారని ధ్వజమెత్తారు.

స్పీకర్ మనుషులు గత రాత్రి నుంచి డైరెక్టర్ల ఇళ్లకు వెళ్లి వారిని నజరానాలతో లొంగదీసుకునే ప్రయత్నం చేశారని, వినకపోవడంతో బెదిరింపులకు దిగారన్నారు. అప్పటికీ వారు దిగిరాకపోవడంతో అధికార బలంతో ఎన్నికలు నిలిపివేశారన్నారు. మత్స్య సహకార సంఘం ఓటర్లలో ఇంకా కొంత మంది ఓటింగ్‌లో పాల్గొనవలసి ఉన్నందువల్ల అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరపకుండా నిలిపివేయాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి ద్వారా జయశంకర్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయించారని తెలిపారు. దీంతో చివరి నిమిషంలో ఎన్నికలు వాయిదా వేసినట్టు గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీసు అంటించారన్నారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపాల్సిన జిల్లా మత్స్యశాఖాధికారి వేణుగోపాల్, కలెక్టర్ అధికారపార్టీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని సత్యనారాయణరావు డిమాండ్ చేశారు.

సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు అశోక్‌కుమార్, సయ్యద్ మన్సూర్ హుస్సేన్ చాడా రఘునాథరెడ్డి, హన్మకొండ సాంబయ్య, మార్గం సారంగం, ఎండీ రహీం, కుసుమ శ్యాం, గొల్లపల్లి ఈశ్వరాచారి, గణపురం మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

సింగరేణిలో ఓసీపీల పేరుతో కబ్జాలు

మావోయిస్టు పేరుతో భూపాలపల్లి కేటీకే 2వ గని ప్రహరీకి వాల్‌పోస్టర్లు
ఆరా తీస్తున్న పోలీసులు



వెలిసిన వాల్‌పోస్టర్

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి: సింగరేణి ప్రాంతంలో 30 ఏళ్లగా భూనిర్వాసితులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు లేవని మావోయిస్టు కేకేడబ్ల్యూ కార్యదర్శి దామోదర్ పేరుతో వెలిసిన వాల్‌పోస్టర్లలో ఆరోపించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే 2వ గని ప్రహరీకి వెలిసిన వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. కేకేడబ్ల్యూ కార్యదర్శి పేరున వెలిసిన ఈ వాల్‌పోస్టర్ లో పలువురిని హెచ్చరించడం చర్చనీయాంశంగా మారింది.

కాగా, ప్రజలను మభ్యపెట్టి, అమాయకులైన ఎస్సీ, ఎస్టీల విలువైన భూములను లాక్కుని వారికి జీవనం లేకుండా చేశారని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు కింద 1500ఎకరాలు తీసుకున్నారని, అందులో 100ఎకరాల భూ కుంభకోణం జరుగగా, నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా విచారణ జరిపి ఏనిమిది మందిపై కేసు పెట్టి ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నించారు. ఇప్పుడు టీఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా రైతులకు న్యాయం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. స్పీకర్ మధుసూదనాచారి, ముగ్గురు కుమారులు ఊళ్ల పంచుకుతింటున్నారని ఆరోపించారు. నాడు ఓసీలు వద్దన్న కేసీఆర్ ఇప్పుడు ఓసీలు తీస్తూ ఊళ్లకు ఊళ్లు ఎందుకు బొందలగడ్డలు చేస్తున్నారో తెలుపాలని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు.

చల్లూరి సమ్మయ్య, మధు, బుర్ర రమేష్, సిద్ధు, చిన్న రాజయ్య భూకబ్జాలకు పాల్పడుతూ జనాన్ని భయపెడుతున్నారని ఇదివరకే చాలాసార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోకపోతే శిక్ష తప్పదని ఆ వాల్‌పోస్టర్‌లో హెచ్చరించారు. అయితే ఈ పోస్టర్లు అసలివా..? నకిలీవా అనే చర్చ సాగుతోంది. వాల్‌పోస్టర్‌ను తొలగించిన పోలీసులు వాటి విషయమే ఆరా తీస్తున్నారు.

మానుకోటను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

హెల్మెట్‌లను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలి
అవగాహన సదస్సులో మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా



హెల్మెట్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా, ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : వాహనదారులు హెల్మెట్‌లు ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించి మహబూబాబాద్‌ను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్మెట్‌పై అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రీతిమీనా, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

స్థానిక ఎన్టీఆర్‌స్టేడియం నుంచి ప్రారంభమైన ద్విచక్రవాహనాల హెల్మెట్ అవగాహన ర్యాలీ వివేకానంద సెంటర్, ఆర్టీసీ మీదుగా నెహ్రూసెంటర్‌కు కొనసాగింది. ఆపై మదర్ థెరిస్సా సెంటర్‌లో నిర్వహించిన హెల్మెట్ అవగాహన సదస్సులో కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ యుక్తవయస్సులో ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు విలువైన ద్విచక్రవాహనాలు కొనిస్తూ హెల్మెట్‌లను ఇవ్వడం మరిచిపోతున్నారన్నారు. జిల్లాలో తొలిసారి నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీకి 16 మండలాల్లోని 18 పోలీస్‌స్టేషన్ పరిధి నుంచి 200 మంది పోలీసులు, జిల్లా కేంద్రంలోని 300 మంది యువకులు ద్విచక్రవాహనాలతో పాల్గొనడం హర్షణీయమని అందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.

ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ కొత్తజిల్లా ఆవిర్భవించాక 75ద్విచక్రవాహన ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, అందులో 40 మంది ప్రాణాలు కోల్పోగా 60 మందికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి భద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాల్లో కూడా ఇలాంటి ర్యాలీలు, సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, నాటికల రూపంలో హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించి అలరించారు.

ఈ కార్యక్రమంలో మానుకోట, తొర్రూరు డీఎస్పీలు రాజమహేంద్రనాయక్, రాజారత్నం, ఎస్‌బీ సీఐ శ్రీనివాసరాజు, ఆర్ఐ నర్సయ్య, ఆర్ఎస్సై సతీష్, డీఎఫ్‌వో కిష్టగౌడ్, డీసీఈవో దశరథ్, డీఈవో నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ సీఐ రమేష్‌చందర్, సీఐలు జబ్బార్, మత్తులింగయ్య, రాజయ్య, శ్రీనివాస్, రమేష్‌నాయక్, చేరాలు, సాంబయ్య, ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సైలు పాల్గొన్నారు.

రామప్ప ఆలయ ప్రాకారాన్ని పరిశీలించిన పురావస్తు అధికారులు

వెంకటాపురం(రామప్ప) : జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం ఇటీవల కూలిపోగా పురావస్తుశాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆశాఖ ఏఈ జిలానిపాషా మాట్లాడుతూ కూలిన ప్రాంతాన్ని కొలతలు తీసుకున్నామని, త్వరలో పనులు చేపడతామన్నారు. జిల్లా పురావస్తుశాఖ అధికారి మడిపెల్లి మల్లేషం, సర్వేయర్ ప్రశాంత్, రామప్ప కోఆర్డినేటర్ నాగరాజు ఉన్నారు.



ప్రాకారాన్ని పరిశీలిస్తున్న అధికారులు

'పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి'

వడ్డేపల్లి(హన్మకొండ): రిటైర్డ్ పెన్షనర్స్ పర్సన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాణి సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ వడ్డేపల్లి టీచర్స్ కాలనీ ఫేస్-1లోని కమ్యూనిటీ హాల్‌లో డి. రామచంద్రాచార్యుల అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 డిమాండ్లపై పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి గత జూలై 27న కలిసి ఇచ్చిన మినిట్స్ ప్రకారం 10వ పీఆర్సీ రికమండ్ చేసిన మేరకు 70 సంవత్సరాల నుంచి అడిషనల్ క్వాంటం ఇచ్చినట్లు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు తెలంగాణ ఇంక్రిమెంట్ మాదిరిగా పారితోషికం ప్రకటించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జనవరి నాటికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం

విజన్-2041 లక్ష్యంగా రూపకల్పన

'కుడా' ప్రాజెక్టులపై త్వరలో మంత్రి కేటీఆర్ సమీక్ష

కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి

వరంగల్ సిటీ: 2018 జనవరి నాటికి వరంగల్ మహానగర మాస్టర్‌ప్లాన్ సిద్ధం కానున్నట్లు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ మర్రి యాదవరెడ్డి వెల్లడించారు. మంగళవారం హన్మకొండలోని 'కుడా' కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజన్-2041 లక్ష్యంగా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. జనవరి నాటికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలన్న మంత్రి కేటీఆర్ ఆదేశాలకు మేరకు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. 2013లోనే మాస్టర్‌ప్లాన్ రూపకల్పన జరిగిందని అయితే స్మార్ట్‌సిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగురోడ్డు, టెక్స్‌టైల్ పార్కు వంటి భారీ ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని ఆ మేరకు నూతన మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని మంత్రి కేటీఆర్, డిప్యూటీ సీఎం ఆదేశించడంతో ఆ మేరకు నూతన ప్లాన్ రూపకల్పన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి

విభిన్న వర్గాల అభిప్రాయాల సేకరణ..

'లీ' అసోసియేట్స్ సంస్థ మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో భాగంగా నగరంలోని వివిధ సంస్థలు, ప్రభుత్వాధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఇలా విభిన్న రంగాలకు చెందిన వారి అభిప్రాయాలను ఇప్పటికే సేకరిస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా మహానగర భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని మాస్టర్‌ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు యాదవరెడ్డి తెలిపారు. అందరి అభిప్రాయాల సేకరణ తదుపరి జనవరి నాటికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలనే ప్రణాళికలతో ఉన్నట్లు చెప్పారు.

అనుమతులు లేని ప్లాట్లను కొనొద్దు..

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేని ప్లాట్లను కొనుగోలు చేయవద్దని, లే-అవుట్ ప్లాట్లనే కొనుగోలు చేయాలని చైర్మన్ యాదవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొందరు లే-అవుట్‌లుగా చూపిస్తూ విక్రయాలు జరుపుతున్నారని, మడిపల్లిలో ఇలాంటి విక్రయాలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో అన్ని వివరాలు పొందుపరచామని ఆ మేరకు ఆన్‌లైన్‌లో లే-అవుట్ ప్లాట్, డీపీ నెంబర్ వంటి వివరాలను పొందవచ్చన్నారు. లేని పక్షంలో నేరుగా 'కుడా' కార్యాలయాన్ని సంప్రదించవచ్చని యాదవరెడ్డి సూచించారు. అనధికార లే-అవుట్లను గుర్తిస్తున్నామని, ప్లాట్ల విక్రయదారులపై కఠిన చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే అనధికార లే-అవుట్ల వివరాలను వెల్లడిస్తామన్నారు. హన్మకొండ కొత్త బస్టాండ్ జంక్షన్ పనులు త్వరలోనే అరంభమవుతాయన్నారు.

మంత్రి కేటీఆర్‌చే సమీక్ష..

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ త్వరలో వరంగల్ నగరానికి రానున్నట్లు మర్రి యాదవరెడ్డి చెప్పారు. మహానగర పాలక సంస్థ, కుడా ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష జరుపుతారని వెల్లడించారు. సమావేశంలో కాకతీయ పట్టణభివృద్ధి సంస్థ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, కార్యదర్శి మురళీధర్‌రావు, ఏవో సత్యనారాయణ, లీ అసోసియేట్స్ ప్రతినిధులు రాజీవ్‌శుక్లా పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రాజు



వరంగల్ టౌన్: హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కాశిబుగ్గకు చెందిన బేతి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జి.ప్రశాంత్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చీర భరత్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

మట్టెవాడ: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్, రిటైల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఉచిత శిక్షణతోపాటు ఉపాధి కల్పిస్తామని ఇండియన్ సోషల్ సర్వీస్ ఉపాధి కల్పన కేంద్రం నిర్వాహకుడు ఇమ్మడిశెట్టి దేవేందర్ మంగళవారం తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులు. మరిన్ని వివరాలకు సెంటర్ కోఆర్డినేటర్ 91779 98599, 94406 91816లో సంప్రదించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా జానపద జాతరలు

వరంగల్ అర్బన్ జిల్లాలో 25న జానపద కళోత్సవం

రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ

వరంగల్ కల్చరల్: తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు.. జానపద కళలకు తరగని ఖజానా అని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి ఈ నెలాఖరు వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జానపద కళా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ చెప్పారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జానపద కళాకారులను గుర్తించి వారిచే కళారూపాలను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రాల్లో సమాచార శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని, వీటిలో రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారులు కూడా పాల్గొని ప్రదర్శనలు ఇస్తారన్నారు. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ రూరల్ జిల్లాలో జానపద ఉత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు.

అదే విధంగా 24న జనగామ, మహబూబాబాద్, 25న వరంగల్ అర్బన్, 26న జయశంకర్ జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జానపద జాతర నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 31న హైదరాబాద్ రవీంద్రభారతిలో ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతీ జిల్లా నుంచి 8 కళాబృందాలు ఎంపిక చేసి ప్రదర్శనలు నిర్వహించేందుకు జిల్లా పర్యాటక సమాచార శాఖ అధికారుల సమన్వయంతో వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద కళాకారులకు ప్రోత్సాహం అందించడం, కళాకారులను సత్కరించడం, కళారూపాలను ప్రదర్శింపజేయడం బాధ్యతగా గుర్తించి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జానపద కళా జాతర నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పెద్ద ఎత్తున జరిగే జానపద ఉత్సవాలకు కళాభిమానులు, ప్రజలు భారీగా తరలి వచ్చి కళాకారులను ఆదరించాలని కోరారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో పరకాలలో అంత్యక్రియలు

నివాళులు అర్పించిన ప్రముఖులు

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్యకు పరకాల ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. హైదరాబాద్ నుంచి సోమవారం రాత్రి సమ్మయ్య భౌతికకాయాన్ని పరకాలకు తీసుకువచ్చారు. సమ్మయ్య మృతదేహాన్ని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చి కన్నీటిపర్యంతమయ్యారు.

మాజీ మంత్రి సమ్మయ్య మృతిచెందిన విషయాన్ని సీఎం కేసీఆర్ తెలుసుకుని అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు. సమ్మయ్య భౌతిక కాయంపై జాతీయ పతాకాన్ని ఉంచి ఊరేగించారు. పట్టణ శివారులోని చలివాగు సమీపంలోని ఆయన సొంత భూమిలో కుటుంబసభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయగా వరంగల్ కమిషనరేట్ నుంచి వచ్చిన డిస్ట్రిక్ గార్డ్స్ బృందం ముందుగా గౌరవవందనం చేసింది.



సమ్మయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న పొన్నాల లక్ష్మయ్య

అనంతరం గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులను జరిపారు. తదుపరి సమ్మయ్య భౌతికకాయాన్ని తమ ఆచారం ప్రకారం కుమారుడు సుజయ్ కిరణ్ ఆధ్వర్యంలో పూడ్చిపెట్టారు.

నివాళులర్పించిన ప్రముఖులు..

రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు, ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్, ఆర్డీవో మహేందర్‌జీ, పరకాల ఏసీపీ సుధీంద్ర, డీఎస్పీ సదానందం, ఆర్ఎస్ఐ సురేష్, పరకాల తహసీల్దార్ హరికృష్ణ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దొంతి మాధవరెడ్డి, తాటికొండ రాజయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరోగ్యం, మోహన్, శ్రీధర్, సాం బారి సమ్మారావు, ఇనగాల వెంకట్రాంరెడ్డి, పెసరు విజయచందర్‌రెడ్డి, ఎస్.సంతోష్‌కుమార్,నాగుర్ల వెంకటేశ్వర్‌రావు తదితరులు సమ్మయ్యకు నివాళులర్పించారు.

పోలీసు శాఖలో లేఖాస్త్రాల జోరు

ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్న అధికారులు

ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్: పోలీసు శాఖలో లేఖాస్త్రాల యుద్ధం సాగుతోంది. తమ అధికారి అత్యంత అవినీతి పరుడంటూ కొందరు సహోద్యోగులు లేఖల్లో ఏకరువు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసుల అధికారులు అవినీతి పరులంటూ కరపత్రాలతో ప్రచారాన్ని మొదలు పెట్టారు. వారం రోజులుగా పత్రికా కార్యాలయాలకు అజ్ఞాత వ్యక్తుల పేరిట లేఖలను పంపుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన ఓ అధికారి అవినీతి బాగోతమంటూ లేఖలో సవివరంగా పేర్కొన్నారు. ఈస్ట్ డివిజన్‌లోని సబ్ డివిజన్ కేంద్రానికి చెందిన ఇద్దరు అధికారుల మధ్య గొడవలే లేఖల రూపంలో బయటకు వచ్చినట్టు తెలిసింది.

డివిజన్ ప్రాంతానికి చెందిన ఓ అధికారి అక్రమంగా వసూలు చేపట్టారంటూ లేఖలో పేర్కొన్నారు. సంబంధిత పైఅధికారికి, సదరు అధికారికి మధ్య ఉన్న విబేధాలతోనే లేఖలు బయటకు వచ్చినట్టు తెలిసింది. డివిజన్‌లోని ముఖ్యమైన వ్యాపారులు, మద్యం సిండికేట్‌లను నుంచి నెలవారీ మాముళ్లూ వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. దీంతో పాటు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఫైనాన్స్ నడిపే నలుగురు కింది స్థాయి సిబ్బందితో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. గుడుంబా, గుట్కాల నిర్మూలన అంటూనే పెద్దఎత్తున మాముళ్లను వసూలు చేస్తూ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు చెడు పేరును తీసుకొచ్చారంటూ తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహనాలను సైతం డబ్బులు తీసుకొని మార్చి వేశారని, అధికారి దందాకు అధికార పార్టీ నేత వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు.

ఒకరిని మించి మరొకరు..

తమ అధికారుల ఆగడాలు శృతిమించుతున్నాయంటూ తోటి ఉద్యోగులే లేఖలను రాస్తుండడం పోలీసు శాఖను కలవరానికి గురి చేస్తోంది. ఓ సబ్‌డివిజన్‌లో అధికారుల మధ్య అంతరాన్ని కొందరు ఉద్యోగులు పసిగట్టి రెండు వర్గాలుగా వీడిపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఓ అధికారి ఏకంగా మఫ్టీలో బైక్‌పై ఓ రాజకీయ నాయకుడి ఇంట్లో అడ్డాపెట్టి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఓ నేత ఇంటిని అడ్డాగా చేసుకొని ఇరుపక్షాల నుంచి కామ్‌గా నొక్కేస్తున్నట్టు తెలిసింది. ఇటీవల స్వగ్రామానికి వెళ్లే క్రమంలో ఓ రాజకీయ నాయకుడి వాహనం తీసుకెళ్లి ప్రమాదానికి గురి చేసి బెదిరింపులకు పాల్పడినట్టు తెలిసింది.

ఠాణాలకు వచ్చే ఫిర్యాదుదారుల కదలికలపై నిఘా ఉంచడం మాములుగానే అంతటా ఉంటుంది. దీనికి భిన్నంగా ఇక్కడ మాత్రం ఫిర్యాదుదారులతో పాటుగా సిబ్బందిపైన కూడా తీవ్రమైన నిఘా ఏర్పాటు చేశారు. అధికారుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితిలో ఉండడంతో ఎవరి దగ్గరికి ఎవరెవరూ వస్తున్నారో పసిగట్టి సమాచారాన్ని అందించడానికి అధికారులు వేగులను తమ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకున్నారు.

రాజధానికి చేరిన లేఖలు..

వరంగల్ జిల్లాకు చెందిన అధికారి అవినీతి బాగోతంకు సంబంధించిన లేఖలు హైదరాబాద్‌లో ఉన్నతాధికారులకు చేరాయి. వరంగల్ జిల్లాలో అవినీతి అక్రమాలు పెద్దగా జరుగుతున్నాయంటూ లేఖలో పేర్కొనడంతో ఉన్నతాధికారల దగ్గర పెద్ద చర్చనే జరిగినట్టు తెలిసింది.

గతంలో పోలీసు అధికారులపై అవినీతి ఆరోపణలున్నా, అవి బయటకు రాకుండా ఉండేవి. ప్రస్తుతం ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తుండడంతో సిబ్బంది సైతం పై అధికారుల ఆగడాలను సహించకలేక లేఖాస్త్రాలను సంధిస్తుండడంతో అక్రమార్కుల్లో గుబులు మొదలైంది. గతంలో సైతం ఇలాంటి లేఖలే వెలుగులోకి వచ్చి పెద్ద దుమారమే లేచింది.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



కళ్లెంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

లింగాలఘణపురం: పేదల ఆర్థికాభివృద్ధిని పెంపొందించడంతోపాటు అన్ని వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. మంగళవారం లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో ప్రభుత్వం రూ. 1.88 కోట్లతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే రాజయ్య భూమి పూజ చేపట్టారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిళలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఇన్నాళ్లు దోపిడీకి గురైన తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మిషన్‌భగీరథ, మిషన్ కాకతీయ తదితర అభివృద్ధి పథకాలను చూసి యావత్ దేశం గర్విస్తోందన్నారు. బాలింతలకు ప్రోత్సాహక డబ్బులు, పసిబిడ్డలకు కేసీఆర్ కిట్, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, చేనేత, గీతకార్మికులకు పింఛన్, గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ పథకం ఇలా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు.

కాగా, గ్రామాల్లో మహిళలు ఎదుర్కొనే సమస్యలను స్వయంగా వచ్చి తెల్సుకునేందుకే తాను రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. మహిళలు సమావేశాలు నిర్వహించుకోడానికి కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం రూ. 5లక్షలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పల్లెల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నామన్నారు. అనంతరం పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బోయిని శిరీషరాజు, సర్పంచులు మార్పు శ్రీనివాస్‌రెడ్డి, బస్వగాని శ్రీనివాస్, గొరిగె మదార్, చౌదరిపల్లి విజయ్‌భాస్కర్, మల్లారెడ్డి, యాదయ్య, సోమిరెడ్డి, ఎంపీటీసీలు లావణ్య, గంగసాని భాగ్యమ్మ, ఉప్పల మధు, మీసాల కృష్ణ, హౌజింగ్ ఈఈ దామోదర్‌రావు, తహసీల్దార్ డాక్టర్ నారాయణ, ఏపీఎం శంకరయ్య, ఏపీవో రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, నాయకులు నాగేందర్, చిట్ల ఉపేందర్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్లు ఉపేందర్, సురేందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు భాగ్యలక్ష్మి, భాస్కర్‌రెడ్డి, బోయిని రాజు, గణపతి, చంద్రమౌళి, ఉపేందర్, రాంచందర్, వంగ నాగరాజు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు బాధ్యతాయుతంగా పని చేయాలి

రికార్డులను కంప్యూటరీకరించాలి : డీపీవో రవికుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో రవికుమార్

జనగామ రూరల్ : గ్రామ పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజలకు, ప్రభుత్వానికి జవాబుదారీగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ హాలులో పంచాయతీ కార్యదర్శుల సమావేశం జనగామ ఈవోపీఆర్డీ కతలప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామ జ్యోతి పథకం కింద 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన వివరాలు, ట్యాక్స్‌లు, డిమాండ్ రిజిష్ట్రేషన్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, గ్రామ పంచాయతీ రికార్డులను కంప్యూటరీకరణ చేయాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని మండల ఈవోపీఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యువతను ప్రోత్సాహించేందుకు కృషి : డీసీపీ

జనగామ టౌన్: యువతరం పెడదారి పట్టకుండా అన్ని విధాల ప్రోత్సాహానికి పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందని జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ తేజావత్ వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని మినిస్టేడియంలో వరంగల్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మంగళవారం డీసీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. డీసీపీ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ పటిష్టంలో భాగంగా యువతకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏసీపీలు పద్మనాభరెడ్డి, సంజీవరావు, దుర్గయ్య, సీఐ, ఎస్ఐలు పాల్గొన్నారు.

181 హెల్ప్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

డీడబ్ల్యూవో పద్మజారమణ

జనగామ ఎడ్యుకేషన్: మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 181 సేవలను సద్వినియోగం చేసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి పద్మజారమణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు, గృహిణులు, మహిళలు తమ సమస్యలను హెల్ప్‌లైన్ దృష్టికి తీసుకు రావాలన్నారు. మహిళల రక్షణ కోసం ఇప్పటికే జిల్లాలో సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారన్నారు. ఈవ్‌టీజింగ్, గృహహింస, లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలకు గతంలో ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లక తప్పకపోయేదన్నారు. కొందరు మహిళలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడేవారన్నాను. ప్రస్తుతం తమ సెల్‌ఫోన్ నుంచి 181కు కాల్ చేస్తే సంబంధిత అధికారులు సమస్యను తెలుసుకుని ఫిర్యాదు చేస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు 181 హెల్ప్‌లైన్ నెంబర్‌ను ఈ నెల 19న లాంఛనంగా ప్రారంభించారన్నారు.

చెరువులను గోదావరి జలాలతో నింపాలి

కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి

నర్మెట: తలాపున పారుతుంది గోదారి.. మన బీళ్లు, మన బతుకులు ఎడారి అన్న పాట చందంగా నర్మెట మండల పరిస్థితి తయారయిందని, గోదావరి జలాలను చుట్టు పక్కల ప్రాంతాలకు తరలిస్తున్నారే తప్ప మండలంలోని చెరువులను, కుంటలను నింపడం లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి విమర్శించారు. మంగళవారం నర్మెటలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పొన్నాల లక్ష్మయ్య మండలంలో నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి కృషి చేసి మూడు రిజర్వాయర్లకు గోదావరి జలాలు తీసుకువచ్చాడన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందే తప్ప ఇంతవరకు మండలకేంద్రంలోని ఒక్క చెరువు ను కూడా నింపలేదన్నారు. మండలకేంద్రంలోని నల్ల చెరువు నిండితే నాలుగు గ్రామాల్లోని బోరుబావుల్లో నీళ్లు ఉంటాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటుతున్నా ఇంతవరకు కన్నెబోయినగూడెం రిజర్వాయర్‌కు గోదావరి నీటిని తరలించలేదన్నారు. ఒక్క కాలువను సంపూర్ణంగా నిర్మించలేదన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నర్మెటను దత్తత తీసుకున్నా ఏనాడు పట్టించుకోలేదన్నారు. బొమ్మాకూర్ రిజర్వాయర్ నుంచి చుట్టు పక్కల ప్రాంతాలకు నీటిని తరలిస్తూ నర్మెట ప్రాంతాన్ని ఎడారిలా మారుస్తున్నారని ఆరోపించారు. మండలంలో ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులే కనబడుతున్నాయని, టీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా మండలంలోని చెరువులు, కుంటలను నింపాలన్నారు. లేకపోతే కాంగ్రెస్, మిత్రపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ కొంపెల్లి రమేష్, నాయకులు సారాబు మధు, చెవుల పరశురాములు, యాదగిరి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

గుండాల: ఈ నెల 24న నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎంప్లాయిమెంట్ జనరేషన్ ద్వారా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సదానందం తెలిపారు. గుండాల మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆయా రంగాల్లో రాణించగల నైపుణ్యాలను, వ్యక్తిత్వ వికాసం పెంపొందించేలా మూడు నెలల శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివి 18-26 వయస్సు గల యువతీ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలనే లక్ష్యంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల 24 వ తేదీన ఉదయం 9:30 గంటలకు గుండాల ఐకేపీ కార్యాలయంలో హాజరుకావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణతోపాటు ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి



జనగామలోని ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న డీఎంహెచ్‌వో

జనగామ, ఆంధ్రజ్యోతి: తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణ కోసం 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్నకుమారి అన్నారు. లయన్స్ క్లబ్ జనగామ అబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో మంగళవారం ఏకశిల పబ్లిక్ స్కూల్ ఆవరణలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పాఠశాల కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ అన్నప్రసన్నకుమారి మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులు సోకిన అనంతరం నిర్మూలించడం కష్టమన్నారు. నివారణ కోసం టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఒక్క టీకాతో రెండు వ్యాధులను నివారించే ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తున్న లయన్స్‌క్లబ్‌ల ప్రతినిధులను ఆమె అభినందించారు. అనంతరం 2200 మంది విద్యార్థులకు టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.శంకర్, లయన్స్‌క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ డీఎల్‌కే రెడ్డి, కన్నా పరశురాములు, మిలీనియం, ఆబాద్ క్లబ్‌ల అధ్యక్షులు కర్రె శ్రీనివాస్, రామిని సత్యనారాయణ, జోన్ చైర్మన్ భిక్షపతి, అల్లాడి ప్రభాకర్, పబ్బా చంద్రశేఖర్, రంగరాజు ప్రవీణ్‌కుమార్, ఎ.నర్సిరెడ్డి, వై.వెంకన్న పాల్గొన్నారు.

కొడకండ్లలో...

కొడకండ్ల: మండలంలోని రామవరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దయాకర్, రాజేందర్, స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండలంలోని ధర్మగడ్డ తండ యూపీఎస్‌లో సోమవారం విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్ రమేష్, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బచ్చన్నపేట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బచ్చన్నపేట, ఆలీంపూర్ గ్రామాల మధ్య గల ప్రధాన రహదారిలో కొడవటూరు కమాన్ సమీపంలో సోమవారం సాయంత్రం ద్విచక్రవాహన దారుడిని లారీ ఢీకొట్టడంతో కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల మల్లేశం తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించటంతో హైదరాబాద్ గాంధీకి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని గ్రామస్థులు తెలిపారు. కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ భరత్‌కుమార్ తెలిపారు.

పింఛన్ కోసం వస్తే వ్యవసాయ పనులు...

పోస్టుమాస్టర్ నిర్వాకం ● కళ్లు తిరిగి కింద పడడంతో వృద్ధుడికి గాయాలు



సొమ్మసిల్లి కింద పడి పోవడంతో కాలు విరిగిన రామయ్య

గుండాల : పింఛను కోసం పోస్టాఫీసుకు వస్తే పోస్టుమాస్టర్ వ్యవసాయ బావి వద్ద పనులు చేయించిన సంఘటన మండలంలోని సుద్దాల గ్రామంలో జరిగింది. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన భాకీ రామయ్య పింఛను కోసమని సోమవారం సాయంత్రం సుద్దాలలోని పోస్టాఫీసుకు వెళ్లాడు. కాగా, పోస్టుమాస్టర్ రాంరెడ్డి రేపు వ్యవసాయబావి వద్ద పొలానికి నారు పంచేది ఉంది. పింఛను డబ్బులు అక్కడికే వచ్చి తీసుకోవాలన్నాడు. దీంతో రామయ్య మంగళవారం ఉదయం పింఛను డబ్బుల కోసమని పోస్టు మాస్టర్ బావి వద్దకు వెళ్లగా నువ్వు నాటు వేయి.. నేను డబ్బులు తీసుకు వస్తానని ఇంటికి వెళ్లాడు. కాగా, పోస్టుమాస్టర్ ఎంతకీ రాకపోవడంతో సైకిల్ మీద ఆయ న ఇంటికి వెళ్తుండగా కళ్లు తిరిగి కింద పడడంతో కాలుకు ఫ్రాక్చర్ అయ్యింది. దీంతో గ్రామంలోని ఆర్ఎంపీ వద్ద చికిత్స చేయించుకున్నాడు.

"ఇది రైతుల ప్రభుత్వం. రైతులకు మేలు చేయడమే మా లక్ష్యం. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" ఇదీ సీఎం కేసీఆర్ ప్రకటన. కానీ వ్యవసాయ మార్కెట్లలో ఉన్న పరిస్థితిని చూస్తే చెప్పిన మాటలకు, చేసిన చేతలకు పొంతన కుదరడం లేదు. మార్కెటింగ్ చట్టసవరణకు ప్రయత్నాలు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నామనే ప్రకటనలు అన్నదాతల్లో భవిష్యత్తుపై ఆశలు రేకెత్తిస్తున్నా.. మౌలిక సమస్యలు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. రైతులు పంటను మార్కెట్‌యార్డులకు తెచ్చినప్పటి నుంచి.. దాన్ని అమ్ముకొని ఇళ్లకు పయనమయ్యే సరికి వారి తల ప్రాణం తోకకొస్తోంది. యార్డుల్లో సిబ్బంది కొరతే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.



మార్కెట్ యార్డుల్లో సిబ్బంది లేక ఇబ్బంది

- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్లలో భర్తీకి నోచుకోని 60 శాతం పోస్టులు
- ఉద్యోగ నోటిఫికేషన్లలో మార్కెటింగ్‌శాఖ ఊసే లేకపాయె..
- సిబ్బంది కొరతతో పంటను మార్కెట్‌కు తెచ్చే రైతులకు అసౌకర్యం

వరంగల్ టౌన్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వాటిలో 230 మంది ఉద్యోగులు పనిచేయాల్సి ఉంది. ఇది 20 ఏళ్లకిందటి మాట. పోనీ అదే లెక్కన తీసుకున్నా.. ఇప్పుడు పనిచేస్తున్న ఉద్యోగులు 100 మందే ఉన్నారు. ఇంకా 130 మంది ఉద్యోగులను ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుంది. గత పదేళ్లలో మార్కెట్ కమిటీలలో పనిచేస్తున్న ఉద్యోగులు రిటైరవుతున్నారే తప్పా... కొత్తగా రిక్రూట్‌మెంట్ జరిగిన దాఖలాలే లేవు. అలాంటప్పుడు రైతులకు ఎలా సేవలు అందించగలుగుతారనే ప్రశ్న ఉదయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఢంకా బజాయిస్తూ వస్తోంది. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష ఉద్యోగాల భర్తీలోనూ మార్కెటింగ్ శాఖ పేరు మచ్చుకైనా కనిపించకపోవడం గమనార్హం.

ఉద్యోగులపై పనిభారం..

వ్యవసాయ మార్కెట్ కమిటీలలో గత పదేళ్లుగా ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పడుతోంది. ఉద్యోగుల్లో నెలకు ఇద్దరు, ముగ్గురు పదవీ విరమణ చేస్తుండటంతో ఉన్నవారిపై మరింత పనిభారం పడుతుంది. వందమంది చేయాల్సిన పనిని 40 మంది చేయాలంటే పని ఒత్తిడి ఏమేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. పని ఒత్తిడితో చాలామంది ఉద్యోగులు ఇప్పటికే అనారోగ్యం బారినపడి సతమతమవుతున్నారు.

పత్తి సీజన్‌కు సన్నద్ధత ఏదీ?

ఉమ్మడి జిల్లాలోని సాగుభూమిలోని 60శాతం విస్తీర్ణంలో పత్తి పంటే సాగవుతోంది. దీంతో సాధారణంగా ఈసారి పత్తి దిగుబడి భారీగా ఉంటుందని, మార్కెట్ యార్డులు తెల్లబంగారంతో నిండిపోతాయని అంచనా వేస్తున్నారు. మళ్లీ భారీ మొత్తంలో పత్తి పంట మార్కెట్లను పోటెత్తే అవకాశాలే అధికం. కాగ మార్కెట్ కమిటీలలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్లలో ఖాళీ పోస్టుల వివరాలు

మార్కెట్ కమిటీ	మొత్తం	ప్రస్తుతం	ఖాళీలు
వరంగల్	109	46	63
నర్సంపేట	14	6	8
పరకాల	8	3	5
నెక్కొండ	3	3	0
ఆత్మకూర్	3	1	2
వర్ధన్నపేట	7	3	4
మానుకోట	14	5	9
కేసముద్రం	21	11	10
తొర్రూరు	8	3	5
జనగామ	15	8	7
ఘన్‌పూర్	6	2	4
కొడకండ్ల	5	2	3
ములుగు	13	5	8
కాటారం	4	2	2
మొత్తం	**230**	**100**	**130**

ఉన్న ఉద్యోగులతోనే లాక్కొస్తూ..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 14 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో మొత్తం 230 మంది పనిచేయాలి. కానీ 100 మంది ఉద్యోగులతోనే లాక్కొస్తున్నారు. ఉద్యోగులను బుజ్జగిస్తూ, భయపెడుతూ మొత్తానికి కాలం వెళ్లదీస్తున్నారు. ఏదో.. చేతనైనకాడికి రైతులకు సేవలందించేందుకు అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌లో..

ఆసియాలో అతిపెద్దదిగా పేరుగాంచిన వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొత్తం అవసరమైన పోస్టులు 109. కాగా, ప్రస్తుతం విధుల్లో ఉన్నది మాత్రం 46 మందే. మిగతా 63 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అంటే సగానికి సగం మందే సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నమాట. ఈ మార్కెట్ నుంచి సర్కారుకు ఏటా రూ.20 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతున్నా ఖాళీ పోస్టుల భర్తీకి చొరవ చూపకపోవడం గమనార్హం.

108, 104 వాహనాల ద్వారా పౌరులకు సంచార వైద్యం అందుతున్న సంగతి తెలిసిందే. ఇకపై ఈ తరహా మొబైల్ వైద్యసేవలు పశువులకూ అందనున్నాయి. అత్యవసర వైద్యసేవలు అందక మూగజీవాల మృత్యువాతకు అడ్డుకట్ట వేసే దిశగా ఈ తరహా సేవలకు శ్రీకారం చుట్టనున్నారు. ఏదేమైనప్పటికీ పశు వైద్యం పాడి రైతుల దరిచేరే తరుణం ఆసన్నమవనుండటం హర్షదాయకం. ఈనెలాఖరులోగా సీఎం కేసీఆర్ సంచార పశువైద్య వాహనాల సేవలను ప్రారంభించనున్న నేపథ్యంలో కథనమిది.



మూగజీవాల దరికి వైద్య సిరి

- త్వరలో అందుబాటులోకి రానున్న సంచార పశువైద్య సేవలు
- ఉమ్మడి జిల్లాకు 10 వాహనాల కేటాయింపు
- తొలి విడతలో అర్బన్‌కు మొండిచెయ్యి
- పాడిరైతులకు తప్పనున్న తిప్పలు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 పశువైద్యశాలలు ఉన్నాయి. పశు పర్యవేక్షణ కేంద్రాలు, గ్రామీణ పశు వైద్య కేంద్రాలు 225 దాకా ఉన్నా, వాటిలో కనీస సౌకర్యాలు లేవు. పశువైద్యులు, సిబ్బంది తగిన సంఖ్యలో లేరు. చాలా కేంద్రాలకు సొంత భవనాలు లేవు. పశువులకు వేసే మందులను నిల్వచేసే రిఫ్రిజిరేటర్లు లేవు. సంచార పశువైద్య వాహనాల్లో మందులను నిల్వ చేసే ఏర్పాట్లు కూడా ఉండొచ్చని భావిస్తున్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున సంచార పశు వైద్య వాహనాలను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొత్తం 12 వాహనాలు అందాల్సి ఉంది. ఒక్కో వాహనం ద్వారా నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాల్లోని పశువులకు వైద్యసేవలు అందుతాయి. తొలి విడతలోనే వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి(జయశంకర్) జిల్లాలకు ఈ వాహనాలు అందనున్నాయి.

'అర్బన్' జిల్లాకు మొండిచెయ్యేనా?

- సంచార పశువైద్య వాహనాల పంపిణీ విషయంలో వరంగల్ అర్బన్ జిల్లాకే ప్రభుత్వం మొండిచెయ్యి మిగిల్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు కారణం అర్బన్ జిల్లా పరిధిలో పూర్తిస్థాయి గ్రామీణ నియోజకవర్గాలు లేకపోవడం. పైగా ఈ జిల్లాలో పశు సంపద మిగతా జిల్లాల కన్నా తక్కువగా ఉండడం.
- అర్బన్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నప్పటికీ వీటిలో 7 రూరల్ మండలాలు వేరే జిల్లాల పరిధిలోని నియోజకవర్గాల్లో ఉన్నాయి.
- వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో ఉన్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలు సిద్ధిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్నాయి.
- కమలాపూర్ మండలం కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజూరాబాద్ నియోజవర్గంలో ఉంది.
- ఐనవోలు, హసన్‌పర్తి మండలాలు అర్బన్ జిల్లా పరిధిలో ఉన్నా.. ఇవి రెండూ వరంగల్ రూరల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్నాయి.
- ధర్మసాగర్, వేలేరు మండలాలు అర్బన్ జిల్లా పరిధిలోనే ఉన్నా... ఇవి రెండూ జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోకి వస్తాయి.
- ఖిలా వరంగల్, వరంగల్, హన్మకొండ, కాజీపేట మండలాలు పూర్తిగా అర్బన్‌మయమైన వరంల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఉన్నాయి. ఈ రెండింటిలోనూ పశు సంపద అతితక్కువ. ఈ లెక్కన తొలివిడతలో ఈ రెండు నియోజకవర్గాలకు పశు సంచార వైద్యవాహనాల కేటాయింపు దాదాపు లేనట్టేనని తెలుస్తోంది. ఇటీవల జరిగిన అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లోనూ దాదాపు ఇదే విషయం స్పష్టమైంది.

అధునాతన సాంకేతికతతో..

సంచార పశువైద్యశాలల నిర్వహణకు 104 వాహనాల తరహాలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. అన్ని రకాల అత్యవసర మందులను అందుబాటులో ఉంచుతున్నారు. అంబులెన్సులను జీపీఆర్ఎస్‌తో అనుసంధానం చేస్తున్నారు. దీంతో వాహనం ఎక్కడ ఉందో, ఎక్కడ చికిత్స అందిస్తోందో ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది. ఉపగ్రహ సేవలను కూడా పశువైద్య వాహనాలు సేవలు అందించే ప్రదేశాన్ని తెలుసుకునేందుకు వినియోగించనున్నారు. దీనికి సంబంధించిన ఒప్పందాలు రాష్ట్రస్థాయిలో ఇప్పటికే పూర్తయ్యాయి.


ఉమ్మడి వరంగల్ జిల్లాలో...

పశు వైద్యశాలలు	14
పశు పర్యవేక్షక కేంద్రాలు	107
గ్రామీణ పశువైద్య కేంద్రాలు	116
సంచార పశువైద్య కేంద్రాలు	2

టోల్ ఫ్రీ నెంబర్ 1962


సంచార పశువైద్య వాహనాలు అవసరమున్న వారి కోసం ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ 1962ను కేటాయించింది. అత్యవసర పశువైద్య సేవల కోసం ఈ నెంబర్‌కు పాడిరైతులు ఫోన్ చేస్తే వాహనం గ్రామాలకు చేరుకొని, వైద్య సేవలు అందిస్తుంది. వాహనాలను నియోజకవర్గ కేంద్రాల్లోనే నిలుపుతారు. నిర్ణీత తేదీల ప్రకారం రోజు వారిగా గ్రామాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తాయి సంచార వాహనాలు.

తొలి విడతలో రాకపోవచ్చు



పశుసంపద తక్కువగా ఉండటంతో వరంగల్ అర్బన్ జిల్లాకు తొలి విడత పశుసంచార వాహనాల కేటాయింపు జరగకపోవచ్చు. అయితే ఈ వాహనాల నిర్వహణకు సంబంధించి కార్యాలయం ఏర్పాటుకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని పాత పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని సమకూర్చనున్నాం. మారుమూల ప్రాంతాల్లోని పాడిరైతులకు సంచార పశువైద్య వాహనాలు ఎంతో ఉపయోగపడతాయి.

- ఎం.భిక్షపతి, వరంగల్ అర్బన్ జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి



మౌనిక.. జీవన్మరణ పోరాటం

- లివర్ పూర్తిగా చెడిపోవడంతో తీవ్ర అనారోగ్యం
- కాలేయ దానానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ
- శస్త్రచికిత్స చేయించే స్థోమత లేని వైనం
- దాతల సాయం కోసం ఎదురుచూపులు

ఎల్కతుర్తి (వరంగల్ అర్బన్ జిల్లా)

ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన కౌంజుల శ్రీనివాస్- శ్రీమతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. రెక్కలు ముక్కలు చేసుకొని తమ పిల్లల్ని ఉన్నత విద్యలు చదివించారు.. వెతికివెతికి తగిన సంబంధాన్ని ఎంపికచేసి పెద్ద కుమార్తె మౌనిక పెళ్లి చేశారు.. బాధ్యత తీరిందని వారు ఊపిరిపీల్చుకుంటున్న తరుణంలో, వివాహం జరిగిన సంవత్సరానికి కుమార్తె అకస్మాత్తుగా పుట్టినింటికి చేరడంతో షాక్‌కు గురయ్యారు ఆ తల్లిదండ్రులు. లివర్(కాలేయ) సంబంధ అనారోగ్యంతో బాధపడుతోందనే సాకుతో అల్లుడు తమ బిడ్డను సాగనంపాడని తెలుసుకొని కుమిలిపోతున్నారు. కన్నబిడ్డకు కాలేయ శస్త్రచికిత్స చేయించే ఆర్థిక స్థోమత లేక లోలోన కుమిలిపోతున్నారు.



అనారోగ్యం బారినపడిన కుమార్తె మౌనికతో తల్లిదండ్రులు

కాలేయదానానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ..

మౌనిక లివర్ పూర్తిగా చెడిపోయిందని, అందువల్లే ఆమె నోటి నుంచి రక్తం పడుతోందని, అన్నం జీర్ణం కావడం లేదని వైద్యులు తెలిపారు. ఈవిషయం తెలుసుకొని కేవలం వైద్యపరీక్షల కోసమే ఇప్పటిదాకా రూ.3 లక్షలు వెచ్చించారు. పరిస్థితి విషమించడంతో ఇటీవల హైదరాబాద్‌లోని కేర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆపరేషన్‌కు రూ.30 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో నిర్ఘాంతపోయారు. లివర్ డొనేషన్(కాలేయ దానం) కోసం నిమ్స్‌లోని జీవన్ స్వచ్ఛంద సంస్థకు, విజయవాడలోని మరో స్వచ్ఛంద సంస్థలకు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. ఆ సంస్థకు చెందిన వారు లివర్ అందించేందుకు సరేనన్నప్పటికీ ఆపరేషన్ ఖర్చులకు సరిపడా డబ్బులు లేక ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తే శస్త్రచికిత్స పూర్తి అవుతుందని మౌనిక అమ్మానాన్న అంటున్నారు. మనసున్న దాతలు తమను 9908759976 నంబర్‌లో సంప్రదించాలని వేడుకుంటున్నారు.

ఎడాపెడా ఎర్రమట్టి తవ్వకాలు

ములుగు మండలంలోని మల్లంపల్లిలో అక్రమ ఎర్రమట్టి దందా కొనసాగుతోంది. స్థానికంగా అపార ఖనిజసంపదను కొందరు ఇతర ప్రాంతాలకు తరలించి జేబులు నింపుకుంటున్నారు. అర్ధరాత్రి సమయంలో అటవీ భూముల్లో తవ్వకాలు జరిపి, ఎర్రమట్టిని సేకరించి రహస్య ప్రదేశాల్లో డంప్ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.. నిల్వ చేసిన ప్రదేశాల నుంచి మట్టిని ఇతర ప్రాంతాలకు వాహనాల్లో తరలిస్తున్నారు. ఈక్రమంలో వరంగల్ మార్గంలోని పలు ప్రాంతాల అటవీశాఖ అధికారులకు ముడుపులు ముట్టజెప్పుతున్నట్లు తెలుస్తోంది. వివరాలివీ..

- అటవీ భూముల్లో అర్ధరాత్రి వేళ అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు
- రహస్య ప్రదేశాల్లో డంపింగ్
- వేబిల్లులు లేకుండానే రాత్రికి రాత్రే టిప్పర్లలో తరలింపు
- మామూళ్ల మత్తులో అటవీ శాఖాధికారులు

ములుగు టౌన్ (జయశంకర్ జిల్లా)

ఎర్రమట్టి దందా అడ్డూఅదుపు లేకుండా కొనసాగుతోంది. ఎంతగా అంటే ప్రైవేటు వాహనాల్లో ఎర్రమట్టిని వేబిల్లులు లేకుండానే జయశంకర్ జిల్లా సరిహద్దులు దాటించేంతగా.. మల్లంపల్లి నుంచి ములుగు డివిజన్ కేంద్రాన్ని దాటుకొని వెంకటాపురం మండలంలోని నర్సాపూర్‌కు ఎర్రమట్టి ప్రైవేటు వ్యక్తుల భూముల్లో డంప్ చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై ఆరా తీసే అటవీ అధికారులే లేకపోవడం గమనార్హం.

ట్రాక్టర్ మట్టికి రూ.14వేల ధర..

- అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నర్సరీలు, ప్రభుత్వ ఇతర అవసరాల మేరకు అధికారులు ఎర్రమట్టిని తవ్వేందుకు అనుమతులు ఇచ్చారు. అందుకుగాను తోడినందుకు, మట్టి తరలింపునకు డబ్బులు సైతం ముట్టజెప్పుతున్నారు. అయితే సదరు వ్యాపారి ఆపేరిట తనకున్న యంత్రాలతో మట్టి తవ్వడంతోపాటు సొంత టిప్పర్లు, ట్రాక్టర్లలో మల్లంపల్లి శివారులోని ఓ ప్రైవేటు పాఠశాల ఎదుట డంప్ చేస్తున్నట్లు తెలుస్తోంది.
- ఎర్రమన్ను డంప్ చేసిన ప్రదేశం నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు ఆర్డర్లవారీగా వాహనాల్లో తరలిస్తున్నట్లు సమాచారం. ఇదేమిటని అడిగే రెవెన్యూ శాఖల అధికారులపై కాసులు కురిపిస్తూ దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలున్నాయి.
- హన్మకొండ పరిసర ప్రాంతాలకైతే ట్రాక్టర్‌కు సుమారు రూ.12వేల నుంచి రూ.14వేల ధరకు మట్టిని అమ్ముకుంటున్నారంటే వ్యాపారం ఏమేరకు కొనసాగుతుందో అర్థమవుతోంది.
- ఎస్సారెస్పీ కాలువకు గండిపడగా దానిని పూడ్చేందుకు ఆశాఖ ఇంజనీరింగ్ అధికారులు ట్రాక్టర్లలో కాలువ గట్టున్న ఉన్న భారీ మట్టి దిబ్బలనుంచి మట్టిని తరలించి గండిపూడ్చారు. అయితే ఇటీవల మిగిలిన మట్టిని సదరు వ్యాపారి జేసీబీలతో సొంతానికి తరలించినట్లు తెలుస్తోంది.

ఎక్కడ చూసినా గుంతలే..

గతంలో మల్లంపల్లి - మహ్మద్‌గౌస్‌పల్లి మధ్యలోని ఓ కుంటలో అర్ధరాత్రి మట్టితోడి సమీపంలోని ఓప్రైవేటు భవన నిర్మాణానికి తరలించారు. ఆ సమయంలో పోలీసులు సైతం జరిమానా విధించారు. అయితే అటవీ, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఈ దందా సాగుతున్నట్లు ఆరోపిస్తున్నారు. మల్లంపల్లిలోని ఎస్సారెస్పీ కాలువ నుంచి మొదలుకొని సమీపంలోని అడవిలో ఎక్కడ చూసినా మట్టితోడేసిన గుంతలే దర్శనమిస్తున్నాయంటే ఏమేరకు మట్టి తరలిపోతోందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఎర్రమట్టికి భలేగిరాకీ ఉంటోంది.

నర్సాపూర్ ఘటనతో వెలుగులోకి..

వెంకటాపురం మండలం నర్సాపురం గ్రామానికి మల్లంపల్లి నుంచి అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారనే సమాచారంతో మండల రెవెన్యూ అధికారుల ఆదేశాలమేరకు స్థానిక వీఆర్‌వో శంకర్ లారీలను స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి వేబిల్స్(అనుమతులు)లేనట్లు నిర్ధారించుకొని రెండు టిప్పర్లను ములుగు సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్ ఆదేశాల మేరకు కార్యాలయానికి తరలించారు. డ్రైవర్లు పారిపోయినట్లు సమాచారం. అయితే నర్సాపురానికి మూడు లారీల్లో ఎర్రమట్టి రాగా ఒక లారీలోని మట్టిని డంప్‌చేసి లారీని అక్కడి నుంచి తప్పించినట్లు సమాచారం. ఈలారీలు మల్లంపల్లికి చెందిన సదరు వ్యాపారివేనని తేలడంతో ఈ దందాపై విచారణ దిశగా రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు.



మల్లంపల్లి సమీపంలో జేసీబీతో మట్టిని ట్రాక్టర్‌లోకి నింపుతున్న దృశ్యం(ఫైల్)

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
